# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 28, అక్టోబర్ 2025 16 పేజీలు




## అకాల వర్షాలతో పంట నష్టం జరగకుండా..

# చర్యలు తీసుకోండి




**రెండు రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి**

**పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్**

**కలెక్టర్లకు సూచనలు చేసిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల**

2వ పేజీలో...

**కొత్తగూడెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ,



2వ పేజీలో...

## తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి జలగ

**ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ గ్రామపరిపాలన అధికారి..**

**భూమి రిజిస్ట్రేషన్ కొరకు రూ 60 వేలు డిమాండ్..**

**ఉన్నతాధికారుల పాత్రపై విచారణ**

**ములకలపల్లి అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయం మరోసారి అవినీతి మరకను అంటించుకుంది. భూమి రిజిస్ట్రేషన్ పనుల కోసం ఓ బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా, పూసు గూడెం గ్రామపరిపాలన అధికారి




2వ పేజీలో...

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త** లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్










## అకాల వర్షాలతో పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి..)

మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ... తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ... తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కవులు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం అదగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ... పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సమర్థవంతంగా కొనుగోలు కొనసాగుతున్నదని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు వంటి సదుపాయాలు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 193 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సి.సి.ఐ ఆధ్వర్యంలో 6 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రాబోయే రెండు రోజులపాటు వర్షాలు కొనసాగనున్న నేపథ్యంలో రైతులు హార్వెస్టింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించి, దీనిపై విస్తృత ప్రచారం చేపడతామని చెప్పారు. అదేవిధంగా అధిక వర్షాల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. వీడియోకాన్ ఫ్రెండ్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే రెండు రోజులు పాటు అధిక వర్షాలు ఉన్న నేపథ్యంలో రైతులు హార్వెస్టర్లు తాత్కాలికంగా నిలిపేయాలని సూచించారు దానికి తగినట్టుగా వ్యవసాయ శాఖ సంబంధిత శాఖల అధికారులు రైతులకు సమాచారం చేరే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రోజు ధాన్యం సేకరణ వివరాలు, గన్ని బ్యాగులో వివరాలు నివేదికల సమర్పించాలని దాని ద్వారా ఇంకా ఎంత పంట వస్తుందని అంచనా వేయడం కుదురుతుంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులను కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్టర్ అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, మేనేజర్ త్రినాథ్ బాబు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి..)

దరిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్తులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి జలగ

(మొదటి పేజీ తరువాయి..)



(జిపిఓ)శ్రీనివాస్ అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) వలకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ వైవి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన దాడిలో ఈ అధికారి రూ.పదిహేను వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

**భూ భారతి పట్టా కోసం రూ.అరవై వేలు డిమాండ్**

డీఎస్పీ వైవి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... పూసుగూడెం ఉమ్మడి పంచాయతీ పరిధిలోని వేముకుంట గ్రామంలోని బాధితుల భూమిని భూభారతి పోర్టల్‌లో పట్టా చేయించేందుకు ఈ నెల 22న స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ పని పూర్తవడానికి జిపిఓ శ్రీనివాస్ సదరు బాధితుడిని రూ. అరవై వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని పై అధికారులకు ఇవ్వాలని జిపిఓ చెప్పినట్లు సమాచారం.దీంతో బాధితుడు అదే రోజు రూ.ముప్పై వేలు ఫోన్‌పే రూపంలో రూ.పదివేలు నగదు రూపంలో జిపిఓకి అందించారు. మిగిలిన రూ ఇరవై వేలు ఇవ్వాలని అధికారి మళ్లీ డిమాండ్ చేయడంతో, బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు.

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత:**

సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధితుల నుంచి రూ.పదిహేను వేలు లంచం తీసుకుంటున్న సమయంలో జిపిఓ శ్రీనివాస్ ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ వ్యవహారంలో పై అధికారుల పాత్రపై కూడా విచారణ జరుపుతున్నట్లు డీఎస్పీ వైవి రమేష్ తెలిపారు.ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, పౌరులు వెంటనే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, చట్ట ప్రకారం పనులు జరిగేలా తమ శాఖ బాధితులకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# పత్తి రైతులకు ప్రభుత్వం అండ

**ఏనుమాముల మార్కెట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం**

**రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ**



**వరంగల్ బ్యూరో అక్టోబర్ 27 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సి.సి.ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియాలో రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషం అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ట ధరను పొందాలని కోరారు. మార్కెట్ కు వచ్చిన ప్రతీ పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతుందని, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు.ప్రతి విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్లు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. వ్యవ సాయ అధికారుల వద్ద తేమ యంత్రాలు ఉన్నాయని, రైతుల పొలాల వద్దనే తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఆన్లైన్లోనే రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏఈఓ ల ద్వారా చేపట్టి రైతులకు జిన్నింగ్ మిల్లుల వద్ద వేచి ఉండే ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 5995779, వాట్సప్ నెంబర్ 889728 1111 కు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి , సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదారం పెద్ద చెరువులో నాలుగున్నర టన్నులకు పైగా చేపల మృతి

### విష ప్రయోగంతోనే చేపలు మృతి

### సొసైటీ చైర్మన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

*కారేపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్ద చెరువు యందు సుమారు ఆరున్నర టన్నులకు పైగా చేపలు మృతి చెందాయి. సమాచారం తెలుసుకున్న జిల్లామత్స్యశాఖ అధికారి సరిత చెరువును సందర్శించి పంచనామ నిర్వహించి విచారణ చేపట్టారు. చేపలు మృతితో సొసైటీ కి సుమారు 10లక్షల 30 వేల రూపాయలకు పైగా నష్టం వచ్చినట్లు సొసైటీ చైర్మన్ అజ్మీర సుక్య తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాదారం పెద్ద చెరువు సంబంధించి ప్రతి సంవత్సరం సొసైటీ ద్వారా చేపల పెంపకం విక్రయాలు జరుగుతూ ఉంటాయి. ఈ





సంవత్సరం సొసైటీ 70 మంది సభ 10 లక్షలకు పైగా చేప పిల్లలను నాలుగు నెలల క్రితం చెరువులో పోశారు. రోజువారి చెరువు వద్ద పర్యవేక్షి స్తున్న సభ్యులకు ఒకేసారి చెరువు ప్రాంతాల్లో భారీ సంఖ్యలో చేపలు మృతి చెందటం సభ్యులు తీవ్ర ఆందోళన గురయ్యారు. ఈ విషయమై సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో చెరువు వద్దకు వెళ్లి పరిశీలించామన్నారు .కాగా సోమవారం ఉదయం వెళ్లి చూసేసరికిచెరువులో చేపలన్ని చనిపోయి తేలి ఒడ్డుకు కొట్టుకొచ్చినట్లు తెలిపారు దీంతో మా సొసైటీ కి 10 లక్షల.30 వేల రూపాయల నష్టం వాటిల్లిందని సొ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేపల మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు చెరువులో ఏమైనా విష ప్రయోగం చేసి ఉండవచ్చునని తెలిపారు .. దీనికి సంబంధించి విచారణ నిర్వహించి న్యాయం చేయాలని సొసైటీ సభ్యులు కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై చెరువు వద్దకు వచ్చి విచారణ చేపట్టారు.

## మామిడితోటలో యువకుని మృతదేహం లభ్యం

*పెనుబల్లి, అక్టోబర్, ప్రభాతవార్త*



బయ్యన్నగూడెం గ్రామ శివారున గల మామిడి తోటలో కుళ్ళిపోయిన యువకుడి మృతదేహాన్ని స్థానికులు సోమవారం గుర్తించారు. వియం. బంజర్ పోలీస్ లకు ఈ విషయం సమాచారం అందించడంతో తోటలో త పది రోజుల క్రితం మామిడిచెట్టుకు ఉరేసుకుని వున్న కుళ్ళిన శవం కనిపించడంతో పోలీస్ లు పంచనామా నిర్వహించారు. దీంతో పోలీస్ లు విచారించగా పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామానికి చెందిన నడ్డి శాంతకుమార్ (27)గా గుర్తించారు. మృతుని తల్లిదండ్రులకు తెలియపరచి, వియం. బంజర్ ఎస్సై ఎన్. వెంకటేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు ఒకరు మృతి

*పెనుబల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



కారు ప్రమాద ఘటనలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ ఎంట్రన్స్ యు టర్న్ వద్ద ఆదివారం రాత్రి కారు డివైడర్ ని ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తమిళనాడు కు చెందిన ప్రిన్స్, అరుణ దంపతులు, డి. అనీష్ కుమార్ ముగ్గురు ఒడిస్సా లోని కొరపుట్ నుండి చెన్నై కి వెళుతున్నారు. ఈ క్రమంలో పెనుబల్లి శివారులో యు టర్న్ వద్ద గేదె అడ్డు రావడంతో దానిని తప్పించ బోయి అదుపు తప్పి డివైడర్ని రైట్ సైడ్ టైరు ఢీ కొనడంతో 100 మీటర్ల పైగా పల్టీలు కొడుతూ పక్కనే ఉన్న మురికి కాలువలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న డి. అనిష్ కుమార్(27) మృతి చెందగా ఎన్ ప్రిన్స్, ఎస్ రేణుక దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడిది చెన్నై లోని కాంచిపురం కాగా, మిగిలిన ఇద్దరిదీ కన్యాకుమరీ జిల్లా నాగర్ కోయిల్ రా చెందినవారీగా తెలుస్తుంది. బైబిల్ మిషన్ సంబంధించిన కాలేజీలో ముగ్గురు చదువుతున్నారు. ఒడిస్సాలో బైబిల్ మిషన్ మీటింగ్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని బాధితులు తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు,108 ఫోన్ చేయగా పోలీసులు స్థానికుల సహాయంతో కాలువలో పడిపోయిన కారులోని వారిని బయటకు తీసి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అనీష్ కుమార్ మృతి చెందాడని ఆసుపత్రి వర్గాలు తెలియజేసారు. మృతుడి తండ్రి దొరయ్ పిర్యాదుతో వీఎం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రేమలో విరహం ... విద్యార్థిని అదృశ్యం !

*ముదిగొండ ప్రభాతవార్త, అక్టోబర్ 27:*

నెలకొండపల్లి మండలానికి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ముదిగొండలో అదృశ్యమైంది. ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఆ విద్యార్థిని గత కొద్ది రోజులుగా కళాశాలకు హాజరుకాకపోవడంతో ప్రిన్సిపాల్ ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు విద్యార్థినిని మందలించగా, రెండు రోజులు ఇంట్లో ఉంచుకొని తిరిగి కళాశాలకు పంపించేందుకు ముదిగొండకు తీసుకొచ్చిన మేనత్త రజిని. సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యార్థిని "ఒక అబ్బాయిని ప్రేమిస్తున్నాను, నేను చనిపోతాను... ఆ అబ్బాయిని ఎవ్వరూ తప్పుపట్టకండి" అని లేఖ రాసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. విద్యార్థిని మేనత్త రజిని ఫిర్యాదు మేరకు ముదిగొండ సీఐ ఓ. మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు విద్యార్థిని కోసం గాలిస్తున్నారు.

## ఎంపిడిఓగా గోపిశెట్టి సుశ్మిత బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



గ్రూప్ 1 ఫలితాల్లో తల్లాడకు చెందిన గోపిశెట్టి సుశ్మిత మహబూబాబాద్ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుశ్మిత తల్లిదండ్రులతో కలిసి మహబూబాద్‌లో జట్పి సీఈఓకు రిపోర్ట్ చేయగా సోమవారం మహబూబాబాద్ ఎంపిడిఓగా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేయడంతో ఆమె మహబూబాబాద్ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓగా మండల ప్రతిష్ఠ పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మనస్థాపంతో ఉరేసుకుని వ్యక్తి మృతి..

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో ఉరివేసుకుని వ్యక్తి మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన కొక్కిరేణి ఎర్రయ్య (30) కు 15సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లా, హుజుర్ నగర్ మండలం, కాలవపల్లి గ్రామానికి చెందిన హైమావతితో వివాహం జరిగింది. అయితే సోమవారం మధ్యాహ్నం భార్యభర్తల మధ్య గొడవ జరిగంతో మనస్థాపం చెందిన ఎర్రయ్య ఇంట్లో ఉన్న ఇనుప కడ్డీకి చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు ఎర్రయ్య తల్లి కొక్కిరేణి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్, కేసునమోదు..

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పాలేరు వద్ద హైవే బ్రిడ్జీ కింద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సందర్భంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ ను సోమవారం సీజ్ చేయడం జరిగిందని కూసుమంచి పోలీసులు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు...పాలేరు గ్రామం వైపునుంచి ఇసుక లోడుతో వస్తున్న టీఎస్04 ఎఫ్ఆర్ 8606 నంబర్ గల ట్రాక్టర్ ఆపి, ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ బాదావత్ మంగును సంబంధిత పత్రాలు చూపమని కోరితే..ఏమీ లేవని చెప్పడంతో తాను డ్రైవర్ గా నునావత్ నాగేశ్వరరావు వద్ద పనిచేస్తున్నానాని, అతని ఆదేశాల మేరకే ఇసుక తరలించినట్లు పోలీసులు గుర్తించి, అట్టి ట్రాక్టర్ ను పంచ్ ల సమక్షంలో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

*గుండాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త :*

మండలంలోని మండలంలోనిపడుగోనిగూడెం గ్రామానికి చెంది!!న ఊకె పుల్ల!!య్య (నవీన్ ) 20 పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే!! మద్యానికి బానిసై!!న ఊకె పుల్ల!!య్య ఒంటరితనంతో మనోవేదనకు గురై!! పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు!! కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తుండగా ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ సంఘటనపై గుండాల ఎస్ఐ సైదా రావూఫ్ కేసు నమోదు చేసి మృతదేవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించారు.

# నేరాలు-దారుణాలు

## కొణిజర్ల నూతన ఎంపీడీఓగా జి వర్ష

*కొణిజర్ల అక్టోబర్ 27 ప్రభాత వార్త :*



స్థానిక కొణిజర్ల మండల నూతన అభివృద్ధి అధికారిణిగా గ్రూప్ వన్ క్యాడర్ కి చెందిన జి వర్ష సోమవారం భాద్యతలు స్వీకరించినారు. ఇంచార్జి ఎంపీడీఓ ఉపేంద్రయ్య, సిబ్బంది, సాధరస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ వర్ష మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో వెలువడిన గ్రూప్ వన్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించి ఎంపీడీఓ పోస్టుకి ఎంపికై తొలి పోస్టింగ్ నిమిత్తం కొణిజర్ల మండలానికి రావడం సంతోషంగా ఉందని. ప్రజకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాని తెలిపారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ



*తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరంకు చెందిన కటికి వెంకయ్య నాయుడు తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థం సౌండ్ బాక్స్ (మైక్)ను బహుకరించారు. తల్లాడలోని రాఘవ స్టీల్ సిండికేట్ వ్యాపారం నిర్వహించే నాయుడు తన తండ్రి రామచంద్రయ్య, తల్లి బాయమ్మ జ్ఞాపకార్థం మల్లవరం ప్రభుత్వ పాఠశాలకు హితోదికంగా తన వంతు బాధ్యతగా మైక్ బహుకరించినట్లు తెలిపారు. ఈ మేరకు ఎంఈఓ ఎం. దామోదర ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు హరిబాబు, అనిల్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, శివకృష్ణ, వీరమ్మ, దమయంతి, లక్ష్మి, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం నాయుడు దంపతులను ఉపాధ్యాయులు, ఎంఈఓ సన్మానించారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

*తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలోని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల చెక్కులను మంగళవారం రైతు వేదిక నందు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, నాయకులు, జర్నలిస్టులు సకాలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

### వన సమారాధనకు హాజరు కావాలని డిసిపికు ఆహ్వానం

*తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



కుమ్మరి శాలివాహనుల కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వన సమారాధనకు హాజరు కావాలని డిసిపి సరితకు, మాజీ ఎమ్మెల్యేకి సంఘం నాయకుడు కోడూరి వీరకృష్ణ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా వచ్చే నెల 16వ తేదీన సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాప్‌లు పెట్టొద్దు

**- ఐటీడీఏ పిఓకు వైయస్సార్ నగర్ వాసులు వినతి**



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏకు ఎదురుగా ఉన్న వైయస్సార్ నగర్ సమీపంలో బార్ మరియు బెల్ట్ షాపులు ఉండటం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని ఈ క్రమంలో ఈ ప్రాంతంలో వీటిని ఇక్కడి నుంచి ఎత్తివేయాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ కు వైయస్సార్ నగర్ వాసులు సోమవారం ఐటీడీలో జరిగిన గిరిజన దర్బార్లో వినతి పత్రం అందజేశారు. గుడి, బడి పక్కనే ఉన్నా ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పిఓ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన మ్యూజియం ఇటీవల ఆధునికరించడం జరిగిందని ఈ ప్రాంతంలో యాత్రికులు, భక్తులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు నిత్యం సంచరిస్తుంటారని మద్యం దుకాణాలు ఈ ప్రాంతంలో ఉండటం వల్ల అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి బార్,బెల్ట్ షాపులు ఇక్కడి నుంచి ఎత్తివేయాలని పి.ఓకు విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పిఓఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కార్యదర్శి కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి. రవి, తోకల చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని సిఆర్పిఎఫ్ జవాన్ ఆత్మహత్య



**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో ఒక సిఆర్పిఎఫ్ (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్) జవాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం వెలుగు చూసింది. మృతుడు ఉత్తరప్రదేశ్ నివాసి. కాగా ఆత్మహత్యకు కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ సంఘటన గీడం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.మృతుడిని కాన్పూర్‌లోని భవానీపూర్‌లోని వాషర్ మెయిన్ డివిజన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జశ్వీర్ సింగ్ (46)గా గుర్తించారు. నివేదికల ప్రకారం, ఆ సైనికుడు గీడంలోని సీఆర్‌పీఎఫ్ 231వ బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. సోమవారం ఉదయం అతని గదిలో ఒక ఉచ్చుకు వేలాడుతూ అతని మృతదేహం కనిపించింది.

# గుంతలు రోడ్డులో వెళ్ళేదెలా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న రాష్ట్రీయ రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలని ఈ గుంతలలో ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన వచ్చి 22 నెలలు అయినప్పటికీ మండలంలో రహదారులపై ఏర్పడిన గుంతలు పూడ్చలేదని వాహనదారులు ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు రేగకాంతారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించామని పేర్కొన్నారు. రహదారి మరమ్మత్తులు తక్షణమే నిర్వహించాలని లేకపోతే ఆందోళనలు వదులుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ త్వరగా చేపట్టాలి

**- ఐటీసీ యాజమాన్యానికి ఐఎన్టియుసి మిత్రపక్షాల వినతి**



సారపాక, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

ఐటిసి పిఎస్‌పిడి సారపాక పరిశ్రమలో ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషను పెట్టి ఇప్పటికే సంవత్సరం గడిచినప్పటికి ఇంకా పెండింగ్ లోనే ఉందని, కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ వెంటనే చేపట్టాలని కోరుతూ జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్ శ్యామ్ కిరణ్ కి సోమవారం ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో మెమొరాండమ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం కార్మికులను మభ్యపెడుతూ ఆనాడు నోటిఫికేషన్ పెట్టి ఇప్పటికీ సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం ఇది ముమ్మాటికి గుర్తింపు సంఘం ఎన్నికల స్టంట్ అనిదీనికి వత్తాసు పలుకుతున్న మార్వాడి ముసుగులో ఉన్న కార్పొరేట్ యాజమాన్యం వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంవత్సరం క్రితం గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో హడావుడిగా నోటిఫికేషను పెట్టారు. తరువాత ఖి8 నెలలకు వ్రాత పరీక్ష నిర్వహించినప్పటికి ఇంతవరకు అర్హత సాధించిన వారి జాబితాను ప్రకటించక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు ఇలా చేయడం వల్ల యాజమాన్యంపై ఉన్న నమ్మకం పోతుంది. అసలు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉందా! లేదా? లేక ఎన్నికల సమయంలో కేవలం ఒక కార్మిక సంఘానికి లబ్ధి చేకూరేటట్లు నోటిఫికేషను పెట్టారా? ఇలా రకరకాల సందేహాలు అన్ని వర్గాల కార్మికుల్లో నెలకొని ఉన్నాయన్నారు ఇలాంటివి పారిశ్రామిక శాంతికి, సంబంధాలకి మంచిది కాదు. దీనిని ప్రాధాన్య అంశంగా భావించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి: సీఐటీయూ




దుమ్ముగూడెం ప్రభాతవార్త :

కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎలమంచి సీతారామయ్య భవనంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ 4వ మండల మహాసభ అధ్యక్ష వర్గంగా నరేష్ రమణ చిన్నక్క అధ్యక్షతన జరిగిన సభలో ప్రారంభ ఉపన్యాసంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ మాట్లాడారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సర్వే చేసే స్కీములను అంగన్వాడి ఆశ మిడ్ డే మిల్ గ్రామపంచాయతీ వివోఏ తదితర స్కీంలను నిర్వీర్యం చేయాలని చూస్తుందని ,అందులో భాగంగానే స్కీములకు మొత్తం బడ్జెట్ తగ్గించిందని ,గత ప్రభుత్వం 90 నిధులు కేటాయిస్తే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్ మొత్తం తగ్గించిందని,నిధులు తగ్గించినవఫలితంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు బడ్జెట్ పెంచి కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, ఇచ్చేంతవరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్ సిఐటియు నాయకులు చంటి అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు కమలాదేవి పుష్ప గ్రామపంచాయతీ వెంకటేష్ రామకృష్ణ నగేష్ ఆశ నాయకులు శిరోమణి కమల మిడ్ డే మిల్ నాయకులు కుమారి సీతమ్మ మిషన్ భగీరథ సాయిచంద్ ఎస్.ఎల్. ఎస్. ప్రకాష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.




# నిరుద్యోగులకు శుభవార్త...!

**- ఐటిడిఏ పివో బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులను ఉద్యోగులుగా మార్చేందుకు వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారు ఏఐ ఆధారిత ఒక డిజిటల్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి డిజిటల్ ప్లాట్ ఫామ్ (వెబ్సైట్) ఉద్యోగులకు మరియు ఉద్యోగం కల్పించే పరిశ్రమలకు ఒక వారధిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. వెబ్సైట్ : హెచ్ టి టి పి ఎస్//డీట్.తెలంగాణ.జీవోవి.ఇన్ కావున ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల నిరుద్యోగ యువతీ యువకులు పైన తెలిపిన వెబ్సైట్లో తమ యొక్క పేర్లు నమోదు చేసుకున్నట్లయితే వారి యొక్క విద్యార్హతను బట్టి ప్రైవేటు రంగంలో ఉద్యోగం కల్పించబడునని తెలుపుతూ మరిన్ని వివరాలకు భవిత సెల్ ఐటీడీఏ భద్రాచలం నందు సంప్రదించగలరని ఆయన కోరారు.

# పాడైపోయిన రహదారుల వెంటనే నిర్మించాలి

**- టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** సోమవారం దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద ప్రదానరహదారి పై అధిక లోడు ఇసుక లారీల వలన ధ్వంసమై ప్రజారవాణాకు ఆటంకాలు గా మారి ప్రమాదాలకు నిలయులు గా మారిన రహదారులను తక్షణమే నిర్మించాలి అని జిల్లా వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతూ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ... ఈ ఏజెన్సీ ప్రాంత ప్రజల యొక్క సంపదను దోచుకుంటున్న ప్రభుత్వం కనీసం రహదారుల బాగోగులు గాలికొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని,ఏదైనా ప్రమాదం జరిగిన గాని కనీసం అంబులెన్స్ వెళ్ళటానికి కూడా లేని దుస్థితి లో రహదారులు తయారయ్యాయని,ఈ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా రూపాయ నిధులు తెలీని పరిస్థితిలో ఉన్నారని, తెలంగాణా వచ్చి 12 ఏండ్ల కాలంలో గత పది ఏండ్ల లో రహదారులు ఈ దుస్థితిలో లేవని స్థానిక ఎమ్మెల్యే సైతం అభివృద్ధి కోసం పార్టీ మారనని చెప్పుకున్నప్పటికి అభివృద్ధి అనేది ఈ ప్రాంతానికి ఆమడదురంలోనే ఉన్నదని,అభివృద్ధి అనేది ఈ రెండు సంవత్సరాల కాలంలో జరగక పొగ విద్వాంసానికి గురి ఐనది అని ప్రభుత్వం తక్షణమే భద్రాచలం నుండి వాజేడు వారకు పాడైపోన రహదారులను నిర్మించి ప్రజా రవాణా వ్యవస్థ మెరుగు పడేలా చూడాలని లేకపోతే ప్రజాపోరాటాలతోటి ప్రభుత్వాన్నినిలదిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపి.రెసు లక్ష్మీ ౖ. పిఏసీఎస్ డైరెక్టర్ లు బొల్లి వెంకట్రావు కాలవ పూర్ణయ్య. పార్టీ మాజీ మండల కార్యదర్శి కణితి లక్ష్మణ్ పార్టీ మాజీ ఉపధ్యక్షులు తునికి కామేష్ పార్టీ సినియర్ నాయకులు జుంజురి జయసింహా పార్టీ యూత్ కమిటీ నాయకులు రావూలపల్లి పృధ్వీ. వాగే కిట్టు కుమ్మరికుంటా సూర్య జిలకర గంగరాజు పుసం రాజేష్ మాజీ ఉపసర్పంచ్ మడకం భూపతి.పార్టీ నాయకులు అనిల్ తంత్రపల్లి వెంకటేశ్వర్లు బిలపటి లక్ష్మణరావు కాటిబోయిన శ్రీను కుంజా ప్రసాద్ పాండ్రు రాంబాబు జంగిటి రాము యనబోయిన కోటేశ్వరరావు శ్యామల వెంకటేష్ కారం రాంబాబు.పార్టీ సోషల్లమీడియా మాజీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం..

## - అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలి

## - ఏరియా జీఎం శాలేం రాజు

**రుద్రంపూర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యముతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా మన కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్, ఎం. షాలేం రాజు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ మరియు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా లో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు.



ప్రతీ ఫైల్ ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. "జాగరుకత : మా భాగస్వామ్య బాధ్యత (విజిలెన్స్: ఔర్ షేర్డ్ రెస్పాన్సి బిలిటీ)" అనునది ఈ సంవత్సర విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదము అని తెలిపారు. ఈ సందర్భంగా డీజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. అదే విధముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు, అధిపతులు ఉద్యోగులందరిచేత అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెన్నెల నగర్‌లో నీటి, కరెంటు రోడ్డు సౌకర్యాలు కల్పించాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** పట్టణంలోని పాత కొత్తగూడెంలో 75 గజాల ప్రభుత్వ స్థల లబ్ధిదారుల వెన్నెల నగర్ కాలనీలో నీటి, సమస్య కరెంటు సమస్య ,రోడ్ల సమస్య తక్షణమే పరిష్కరించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్తగూడెంలో గత ప్రభుత్వం ఇచ్చిన 75 గజాల స్థలంలో సౌకర్యాలు కల్పించడంలో కాలయాపన సరైంది కాదని స్థలాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించకుండా వదిలేశారని ఆయన తెలిపారు. నీళ్ల లేకుండా ఇండ్లు ఎలా కడతారని అధికారులను ప్రశ్నించాలి. గతంలోనే అక్కడ సమస్యలు పరిష్కరించమని అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసి ఆందోళనలు చేసినప్పటికీ దృష్టి సారించకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు 45 రోజుల్లో ముగ్గు పోసుకోకపోతే రద్దు



అవుతుంది అంటూ అధికారులు హడావుడి చేస్తున్నారు తప్ప ఆ కాలనీలో సమస్యలు పరిష్కరించకపోతే కట్టుకోలేరనే ఆలోచన చేయకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. అనేక స్థలాల్లో విద్యుత్ పోల్లు ఉన్నాయని ఆ నిరుపయోగ విద్యుత్ స్తంభాలను తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయనే అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ సుజాతకు అందించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫారం అధికారులు, సిబ్బంది సమావేశం

**కొత్తగూడెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** డిసిఓ కార్యాలయంలో పిఏసిఎస్ సీఈఓలతో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ పరిధిలో పనిచేయుచున్న ఆయిల్ పామ్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో ఆయిల్ పామ్ యొక్క ఆవశ్యకత, ప్రయోజనాలు, సబ్సిడీ వివరముల వివరించడం జరిగింది. సొసైటీ





పరిధిలో 100 ఎకరాల టార్గెట్ గా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి హెచ్ ఎస్ ఓ జంగ కిశోర్, పీసీఓ ఎ. శ్రీనివాస్, ఆయిల్ ఫెడ్ డి .ఓ రాధాకృష్ణ, గోద్రెజ్ డి .ఓ రామకృష్ణ, ఉద్యాన అధికారులు, ఆయిల్ పామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు భాగం కేశవులు మృతి

## - నివాళులర్పించిన కూనంనేని, భాగం, సాబీర్ పాషా

**కొత్తగూడెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** సిపిఐ, ఏఐకేఎస్ వుమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, సుజాతనగర్ మండలం కొత్త అంజనాపురం గ్రామానికి చెందిన భాగం కేశవులు (83) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. కేశవులుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హైద్రాబాదులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ప్రజాసంఘాల సమావేశాన్ని ముగించుకొని హుటాహుటిన కొత్త అంజనాపురం గ్రామానికి చేరుకున్నారు. మృతదేహంపై పార్టీ కండువాను, పూలమాలను ఉంచి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సంతాపసభ, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... భాగం కేశవులు పార్టీకి, ఏఐకేఎస్ సంఘానికి యెనలేని సేవలందించారని,



రజబ్ అలీ, గురుప్రసాద్ వంటి సీనియర్ నాయకులకు సమకాలికుడిగా ఈ ప్రాంతంలో సేవలందించారన్నారు. కేశవులు మృతి సుజాతనగర్ ప్రాంత ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాల సాధనకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు, సిహెచ్ వెంకటేశ్వర్ రావు, టి వెంకటేశ్వర్ రావు, వివిధ పార్టీల నాయకులు నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు 2025 ప్రారంభం...

## - పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు...

**కొత్తగూడెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**



సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఈ నెల 27 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు, సింగరేణి విద్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా తొలిరోజు సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయము లో జిఎం(ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిథిగా డైరెక్టర్ (ఈ ఎం) ఎం.తిరుమల రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత" అనే నినాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందు నుండే అనగా 18.08.2025 నుండి 17.11.2025 వరకు మూడు నెలల పాటు ప్రచార కార్యక్రమాల నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా మనం సోమవారం నుండి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకుంటున్నాం అని తెలిపారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్టతని తీసుకురావటానికి కృషి చేస్తుంది అని మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరం మరియు దాని ద్వారా సంస్థ, రాష్ట్రం మరియు దేశం కూడా అభివృద్ధి చెందుతుని అని అన్నారు. సంస్థ లో అందరూ నిబద్ధతతో పని చేయటం ద్వారా సంస్థ భవిష్యత్తు అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతారు అని తెలిపారు. అవినీతికి వ్యతిరేక ప్రచారం లో భాగముగా జరిగే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా, పారదర్శకముగా, అంకితభావముతో నిర్వహించాలని, సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొచ్చి అవినీతి కార్యకలాపాలను ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ ఎన్డి షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏ కార్పొరేట్ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.



# రాష్ట్రస్థాయి పరీక్ష సుదిమల్ల విద్యార్థికి ద్వితీయ బహుమతి...

**రుద్రంపూర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

జై గోమాత గోవు పర్యావరణ పరిరక్షణ శాస్త్రీయ విజ్ఞానము గోవిజ్ఞాన పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 12,000 మంది విద్యార్థులతో రాయించడం జరిగినది. అందులో నుండి 354 మంది జిల్లాస్థాయికి అర్హత సాధించడం జరిగినది. వారికి ఈనెల 15వ తేదీన తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం స్వర్ణ భారతి ఉన్నత పాఠశాలలో కే వై స్వామి ఆధ్వర్యంలో 354 మందికి జిల్లా స్థాయి పరీక్ష నిర్వహించడం జరిగినది. 354 మంది విద్యార్థినీ విద్యార్థుల నుండి 83 మంది రాష్ట్రస్థాయికి అర్హత సాధించడం జరిగింది. ఆదివారం హైదరాబాదులో రాష్ట్రస్థాయి పరీక్ష నిర్వహించడం జరిగినది అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామం టి జి టి డబ్ల్యూ ఆర్ జె సి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెన్నెల తృతీయ బహుమతి సాధించారు. రూ. 25వేల



రూపాయలు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గో సేవ బాధ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కేవై స్వామి గారువిద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తృతీయ బహుమతి గెలుచుకోవడం పట్ల జిల్లా కన్వీనర్ కేవై స్వామి హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- జిఎంకి మెమోరాండం ఇచ్చిన గుర్తింపు సంఘం ఎఐటియుసి**

**రుద్రంపూర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో జిఎం కి మెమొరాండం ఇవ్వడం జరిగింది, అనంతరం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జునరావు మాట్లాడుతూ... కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు, ఈ నెల జరిగిన సర్ఫేస్ ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్ కౌన్సిలింగ్ లో అవకతవకలు జరిగాయని, జూనియర్ టెక్నీషియన్స్ ను సత్తుపల్లి కి పంపి అక్కడ విధులు నిర్వహిస్తున్న సీనియర్ టెక్నీషియన్స్ ను ఏరియాలోని డిపార్ట్మెంట్స్ లో సర్దుబాటు చెయ్యాలి అని డిమాండ్ చేశారు, జరిగిన కౌన్సిలింగ్ నీ రద్దుచేసి మళ్ళీ కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం బదిలిచేసి సీనియర్



కార్మికులకు న్యాయం చెయ్యాలనీ కోరారు, అదేవిధంగా వికె కోల్ మైన్ లో పంప్ఆపరేటర్ ఖాళీలను భర్తీ చేయాలిని, పంప్ ఆపరేటర్ యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు అర్హతను, యాక్టింగ్ మాస్టర్స్ బట్టి వారికి ప్రమోషన్ ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమం లో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శిలు హుమాయూన్, ఏం ఆర్ కే ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, బండి వెంకటరమణ, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీక్

**- పంట చేలు, రోడ్డుపై వృధాగా పోతున్న నీళ్లు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 27:**





మండల పరిధిలోని తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారి వినోబానగర్ గ్రామ సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు రోడ్డు పక్కన మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీక్ అయింది. గత నెల రోజుల కాలంగా పైప్ లైన్ లీక్ కారణంగా తాగునీరు వృధాగా పోతుంది. ఈ పైప్ లైన్ ద్వారా ప్రజలకు ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తుంటారు. సరిగ్గా పెట్రోల్ బంక్ ముందు పైప్ లైన్ లీక్ కావడం, రాత్రింబవళ్లు నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పైకి నీళ్ల చేరుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. రోడ్డు మీదకు చేరుతున్న నీళ్ల తిరిగి పక్కనే ఉన్న జూలూరుపాడు గ్రామానికి చెందిన గుండెపిన్ని మధుసూదన్ రావు పత్తి పంట పొలం వరకు పారుతున్నాయి. గత కొన్ని రోజులుగా నీళ్ల ప్రవహిస్తూ ఉండటంతో పంట చేలో ఎక్కువ మొత్తంలో నీళ్ల చేరి చిన్న కుంటను తలపిస్తోంది. పంటకు నష్టం జరుగుతుండటంతో రైతు పలుసార్లు మిషన్ భగీరథ అధికారులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపడుతుండటంతో పైప్ లైన్ లీకులు యధావిధిగానే మారుతున్నాయని రైతు ఆవేదన చెందుతున్నాడు. పెట్రోల్ బంక్ లోకి వచ్చి, పోయే వాహనాలకు కూడా ఇక్కడ ప్రమాదకరంగా మారింది. ప్రజలకు రక్షి త నీటిని అందించే మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకులను తక్షణమే మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని

# కొమ్ముగూడెంలో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 27:** మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అనర్హులను ఎంపిక చేశారని సిపిఎం పార్టీ కొమ్ముగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఆర్డిఓకు నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కొమ్ముగూడెం గ్రామంలో అర్హులైన పేద గిరిజనులను ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో విస్మరించటం అన్యాయమని అన్నారు. ఇప్పటికే పక్కా ఇల్లు ఉన్నవారికి లేదా ధనవంతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ ప్రమేయం ఉండటం వలన అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ చేసి అర్హులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, పార్టీ గ్రామశాఖ సభ్యులు భూక్య బిచ్చు, బానోతు రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మండల ఆత్మ కమిటీ సభ్యులతో కమిటీ చైర్మన్ నూతన పరిచయ కార్యక్రమం

**చండ్రుగొండ ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ తో పాటు మండలాల ఆత్మ కమిటీ సభ్యులను ఎంపిక చేసిన విషయము తెలిసిందే ఇకపోతే సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు ఉమ్మడి మండలాల ఆత్మ కమిటీ సభ్యుల తో పరిచయ కార్యక్రమం స్థానిక రైతు వేదిక నందు ఏవో వినయ్ అధ్యక్షతన నిర్వహించినారు కార్యక్రమానికి అన్నపరెడ్డి పల్లి మండ ఆత్మ కమిటీ సభ్యులు, మరియు చండ్రుగొండ ఆత్మ కమిటీ సభ్యులను నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రరావు పరిచయం కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగాచైర్మన్ వీరభద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవసాయ యంత్రీకరణ పథకం ను మండలంలో ఉన్న



రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ఏడి రవికుమార్ మరియు చండ్రుగొండ, అనుపరెడ్డిపల్లి ఏవోలు, ఏఈఓలు, అధికార పార్టీ నాయకులు బొజ్జ నాయక్. సారేపల్లి శేఖర్ బుంగ శ్రీను ఆత్మ కమిటీ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.




# బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికైన ఎంజెపి విద్యార్థి శ్రీహరి

**- క్రీడాకారుడిని అభినందించిన కళాశాల అధ్యాపక బృందం**

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 27(ప్రభాతవార్త):**



ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ క్రీడా పోటీలకు మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల క్రీడాకారుడు ఎం శ్రీహరి ఎంపికైయ్యాడని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (ఎంజెపిటిబిసి డబ్ల్యుఆర్ బాలురు)కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్కె బురాన్ సోమవారం తెలిపారు. వరంగల్లోని కాకతీయ విశ్వ విద్యాలయంలో ఈ నెల (అక్టోబర్)24 నుండి 26 వరుకు ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ జరిగిందని. బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంజెపి కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థి ఎం శ్రీహరి. క్రీడా స్ఫూర్తిని కనబరిచి. ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడన్నారు. క్రీడలో శ్రీహరి నైపుణ్యాన్ని ప్రదర్శించి. క్రీడా పతకాలు సాధించాలని కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్కె బురాన్ ఆకాంక్షి స్తూ... క్రీడాకారుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సిఓ సిహెచ్ రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం డిసిఓ బ్యూలా రాణి, కళాశాల ఏటిపి శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పిడి రఘువరన్, కళాశాల అధ్యాపక బృందం కూడా క్రీడాకారుడని అభినందించారు.



# కాకర్ల కాంగ్రెస్ నేత గోపయ్యకు ఘన నివాళి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 27:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చెవుల గోపయ్య సోమవారం కన్నుమూశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గోపయ్య భౌతికకాయాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పొన్నెకంటి సతీష్ కుమార్, దుద్దుకూరు మధుసూదన్ రావు, ప్రసాద్, రామిశెట్టి నాగేశ్వరరావు. ఓబిసి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు, యూత్ జనరల్ సెక్రెటరీ అనిల్ నాయక్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్స్ కోసం కౌన్సిలింగ్

**రుద్రంపూర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 30 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావుతో పాటు

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- రైతులకు మద్దతు ధరతో పాటు పారదర్శక కొనుగోలు**

**- ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు**



**మధిర అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

పత్తి రైతులకు మద్దతు ధరతో పాటు పారదర్శక విధానం లో కొనుగోలు ప్రక్రియను చేపట్టే విధంగా సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. సోమవారంమధిర మండల పరిధిలోని మాటూరు గ్రామ సమీపంలో ఉన్న మంజీత్ కాటన్ మిల్లో ఏర్పాటుచేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. కొనుగోలు ప్రక్రియ కు సంబంధించి కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయాలలో మాత్రమే కొనుగోలు కేంద్రానికి పంటను తీసుకొని రావాలని కోరారు. సీసీఐనిర్దేశించిన మద్దతు ధర ప్రకారం రైతుల పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు రమణ నాయక్, అద్దంకి రవి, మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ ,మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు తో పాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.




# టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లలో జానకీపురం విద్యార్థిని గద్దల సిరికి గోల్డ్ మెడల్

**బోనకల్, ప్రభాతవార్త :**



మేడ్చల్ డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఈ నెల 24,25 తేదీలలో జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం సాహితీ జూనియర్ కాలేజీ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుచున్న విద్యార్థిని గద్దల సిరి అండర్ 17 బాలికల విభాగం నందు డబుల్స్ లో గోల్డ్ మెడల్, సింగిల్స్ లో రజిత పథకాలు సాధించింది.కోచ్ సాంబ మూర్తి తన శిక్షణలో సిరి మెడల్స్ సాధించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్త పరిచారు.గోల్డ్ మెడల్ సాధించిన సిరిని ఖమ్మం జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ సిరి ని అభినందించారు.తమ కూతురు కి శిక్షణ ఇచ్చి గోల్డ్ మెడల్ సాధనకు కృషి చేసిన కోచ్ సాంబ మూర్తి కి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిసెంబరు 26న జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి..

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**బోనకల్, ప్రభాతవార్త:**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను డిసెంబరు 26న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు, ఈ సభను సిపిఐ శ్రేణులు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. మండలంలోని కలకోట, ఆళ్లపాడు గ్రామాల్లో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ 4వ రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. ఉత్సవాలలో రాష్ట్ర నాయకులతో పాటు, జాతీయ, ఇతర దేశ నాయకులు పాల్గొని ప్రసంగించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల కార్యవర్గసభ్యులు ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు, యంగల పెద్దరమేష్, సొసైటీ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, బెజవాడ నరేష్, బెజవాడ నరసింహారావు, మల్లాది ధనరాజ్, బెజవాడ పుల్లయ్య, యంగల వెంకటమ్మ, మాతంగి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలంలో గాలికుంటు టీకా కార్యక్రమం

**- జిల్లా అధికారి డాక్టర్ రమణి ఆకస్మిక తనిఖీ**



**ముదిగొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

ముదిగొండ మండలంలోని చిరుమర్రి, వల్లపురం, ఖానాపురం గ్రామాల్లో సోమవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పశువైద్యులు డాక్టర్ రమేష్ బాబు మరియు డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమణి ఆకస్మికంగా గ్రామాలను సందర్శించి కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఆమె గాలికుంటు వ్యాధి సోకితే పాలిచ్చే గేదెల పాల దిగుబడి తగ్గిపోతుందని, దున్నే పశువులు పనికి ఇబ్బంది పడతాయని తెలిపారు.అందువల్ల ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలని ఆమె సూచించారు. పశువైద్య సిబ్బంది గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

# రైతుల సందేహాలకు సమాధానాల వేదిక

**- రేపు రైతు నేస్తం కార్యక్రమం**

**ముదిగొండ ప్రభాతవార్త, అక్టోబర్ 27:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మరియు అధికారులు రైతులకు పంటలపై సలహాలు, సూచనలు అందిస్తున్నారు.ఈ నెల 28వ తేదీన జరగబోయే కార్యక్రమంలో కాపాస్ కిసాన్ యాప్ ఉపయోగాలు, మొక్కజొన్న కొనుగోళ్ల విధానం, ప్రస్తుత పంటల స్థితిగతులు, పురుగులు-తెగుళ్ల నివారణ చర్యలపై రైతులకు వివరించనున్నారు.రైతు సోదరులు తమకు సమీపంలోని రైతు వేదికలలో ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయచంద్ర, మరియు ముదిగొండ ఏవో సరిత రైతులను కోరారు.

# అండగా ఉంటా...

**- ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27ః**

ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో కూనవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రజాసంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. తొలుత నాయకులకు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సుబ్బారెడ్డి, బాలకృష్ణ, ముసలి శ్రీను, జీవరత్నం, గౌస్ పాషా, దినేష్, కనకలక్ష్మి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి 50 కుటుంబాలు..**

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపనులకు ఆకర్షితులై సోమవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాజీ సర్పంచ్‌లు తాటి భిక్షం, తాటి సావిత్రి, కూచిపూడి బాబు, గుండగాని నాగేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందేలా కృషి చేయాలి

**- టియూసిఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందేలా యాజమాన్యం కృషి చేయాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షా వలి అన్నారు. సోమవారం ఏరియాలోని సివిల్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ల అడ్డ వద్ద సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మిక సంఘాల ఐక్య పోరాటం వల్లే కార్మికులకు నేడు ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసింది అన్నారు. ఈనెల 28 ,29 తేదీలలో ఇల్లందులో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, కార్మికులు తమ కుటుంబ వివరాలు ఇవ్వాలన్నారు. కార్మికుడి వాటా యాజమాన్యమే భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రవీణ్, తరుణ్, జమున ,గంగ ,రాజేశ్వరి, సైదా, మంజు, బాబురావు, లింగమూర్తి ,చిలకమ్మా ,దుర్గ విజయ, కిరణ్, లింగం, నవీన్, ప్రణయ్, సుమన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

- రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి
- రాబోయే 2 రోజుల పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి
- పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు



**ఖమ్మం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**

తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి, ధాన్యం, మొక్క వంటి పంటల కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షి ంచారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే 2 రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమీషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ. తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ పంటను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. రైతులకు నష్టం కలగవద్దు అని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ.. ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరగనున్నదని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపిలో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్త పడాలని సీఎస్ సూచించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. వానాకాలం పంట కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో రైస్ మిల్లర్ల దగ్గరనుంచి బ్యాంకు గ్యారంటీలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటీలు లేకుండా ధాన్యం అలాట్మెంట్ చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో నవంబర్ 1 నాటికి పంట కొనుగోలు కేంద్రాలను వంద శాతం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఆర్డీఓ వెంకటరమణ, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సునీత, సంబంధిత అధికారులు,



# నేడు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన

- రూ.43 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజలు

**మధిర అక్టోబర్ 27 ప్రభాతవార్త:**



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం నియోజకవర్గం లో పర్యటించనున్నారు. నియోజకవర్గ పరిధిలో రూ.43 కోట్ల అంచనా తో నూతనంగా నిర్మించనున్న ఐదు సబ్ స్టేషన్ల తోపాటు మధిర పట్టణంలో అంతర్గత విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులకు ఆయన భూమి పూజలు చేయనున్నారుమధిర ఎరుపాలెం బోనకల్ మండలాల్లో ఆయన పర్యటన కొనసాగునున్నది. మంగళవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాదు నుండి నేరుగా ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చేరుకోనున్న ఆయన అక్కడ రూ 3 కోట్ల అంచనా తో చేపట్టనున్న 33/11 కె వి సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. అక్కడి నుండి మధిరకు చేరుకొని పట్టణంలోని జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద 28 కోట్ల అంచనా తో చేపట్టనున్న అంతర్గత విద్యుత్ లైన్ల నిర్మాణ పనులకు, మడుపల్లి సబ్స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. సాయంత్రం 4 గంటల కు బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చేరుకుని అక్కడ బ్రాహ్మణపల్లి లక్ష్మీ ్మపురం చిరునోముల గ్రామాలలో నూతనంగా చేపట్టనున్న 33/11 కె వి సబ్ స్టేషన్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తారు. పర్యటనలో భాగంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఇతర శాఖల అధికారుల తో ఆయన అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

## - పర్యటనను విజయవంతం చేయండి: రమణ గుప్తా

మంగళవారం మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా పార్టీ శ్రేణులను కోరారు. 28 కోట్ల అంచనాతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ల నిర్మాణ పనులకు సంబంధించి మడుపల్లి లో నిర్మించనున్న సబ్ స్టేషన్ కు సంబంధించి ఏర్పాట్లను జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, కరివే సుధాకర్ నవీన్ రెడ్డి, తన్నీరు రామకృష్ణ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.

# ముగిసిన మద్యం లైసెన్సుల కేటాయింపు...

- 88 దుకాణాలకు 3922 దరఖాస్తులు
- అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు...
- డ్రా తీసి దుకాణాలు కేటాయించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు.






అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష ్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్సం, బంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిచివస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారు
- 3 నెలల్లో ప్రభుత్వం కూలిపోవడం ఖాయం
- ఆర్ఎల్‌డి పార్టీ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు
- యువత రాజకీయాల్లోకి రావాలి తెలంగాణను ఏలుకోవాలి
- తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్




**ఖమ్మం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని వారు నేడు మంత్రులుగా కమీషన్ల కోసమే పని చేస్తున్నారని వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు 95శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. రాజీవ్ యువవికాసం పేరిట 5 లక్షల మంది నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు తులం బంగారం, గృహలక్ష్మీ పథకం క్రింద రూ. 2500లు చెల్లించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ లో గెలిచి వస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారని, మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుందని, మిగతా జిల్లాల్లో కూడా ఈ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు జాబ్ మేళ నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటాచారి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంట్యాల నరసింహారావు, కార్యదర్శి నూనె భాస్కరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జానీ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




## క్లీన్ ఖిల్లా కార్యక్రమంతో ఖమ్మం చారిత్రక కోటకు కొత్త రూపు

- పరిశుభ్రమైన ఖిల్లా - అభివృద్ధి దిశగా ఖమ్మం ముందడుగు
- జమలాపురంలో కొత్త జోనల్ కార్యాలయ ప్రారంభం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 27:**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలోని చారిత్రక ఖిల్లా ప్రాంగణంలో ఈరోజు "క్లీన్ ఖిల్లా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ స్వయంగా పాల్గొని శుభ్రతా కార్యక్రమానికి నాంది పలికారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిఆర్ఎఫ్) సిబ్బంది శ్రమిస్తూ కోట ప్రాంగణంలోని చెత్త, పొదలు, పాత నిర్మాణ అవశేషాలను తొలగించారు. మేయర్ నీరజ మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మన నగర గర్వకారణం. ఈ చారిత్రక స్థలాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచడం మనందరి బాధ్యత. ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామిగా మారాలి అని అన్నారు. సిబ్బంది పని చేసే సమయంలో భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని, ప్రాంగణం పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఖిల్లా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆమె హైలైట్ చేశారు. ఖమ్మం నగరాన్ని సాంస్కృతికంగా, పర్యాటకంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, డాక్టర్ తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. తదనంతరం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్ జమలాపురం కేశ్వరావు పార్క్‌లో ఏర్పాటు చేసిన కొత్త జోనల్ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత సులభంగా, వేగవంతంగా మున్సిపల్ సేవలను అందించేందుకు జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. పౌర సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించే విధంగా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. మున్సిపల్ సంస్థ అభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ దిశగా నిరంతరం కృషి చేస్తోంది, అని చెప్పారు. జోనల్ ఆఫీసు ద్వారా పౌరుల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజా సేవల్లో మర్యాద, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దోన్వాన్ సరస్వతి, సహాయ కమిషనర్ అనిల్ కుమార్, ఇంజనీర్ కృష్ణలాల్ , శ్రీనివాసులు, ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక , స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మేయర్ ప్రారంభించిన ఈ జోనల్ కార్యాలయం ద్వారా 32వ డివిజన్ ప్రజలకు అవసరమైన పౌర సేవలు సులభతరం కానున్నాయి. నగరంలోని మిగతా ప్రాంతాల్లో కూడా ఇలాంటి జోనల్ కార్యాలయాల ఏర్పాటుతో మున్సిపల్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని అధికారులు భావిస్తున్నారు.




## అంగరంగ వైభవంగా సుబ్రమణ్యేశ్వరస్వామి కళ్యాణం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మధ్యాహ్నం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి శాంతి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి మంగళవాయిద్యాలతో కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి కళ్యాణతంతును నిర్వహించారు. పురోహితులు దాములూరి వీరభద్ర, దాములూరి కృష్ణశర్మలు కళ్యాణ క్రతువు నిర్వహించి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఈవో



రామకోటేశ్వరావు ఆలయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వరరావు మడిశెట్టి మదన్మోహన్ ఆత్మకూరి వెంకట్రామారావు, తాళ్ల పెల్లి శంకర్ బోళ్ల వంశీ కందికట్టు సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటు మల్లేశ్వర స్వామికి అభిషేకాలు జరిపిన జిల్లా న్యాయమూర్తులు

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా జిల్లా న్యాయమూర్తి కల్పన సబ్ కోర్ట్ న్యాయమూర్తి ఉమాదేవిలు దేవాలయంలో అభిషేకాలు చేశారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వారిని సత్కరించి ఆలయంలోకి ఆహ్వానించారు అనంతరం స్వామివారికి అభిషేకాలు చేశారు ఈ కార్యక్రమంలో ఈవో రామకోటేశ్వరావు తోటకూర వెంకటేశ్వరరావు ఆలయ అర్చకులు దామాలూరి వీరభద్రరావు, కృష్ణశర్మలు పాల్గొన్నారు.



## మొదటి కార్తీక సోమవారం స్వామి వారికి అభిషేకాలు

- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**





శివునికి ప్రీతీపాత్రమైన పవిత్ర కార్తీక మాసమహోత్సవాలలో భాగంగా కార్తీక సోమవారం నగరంలోని శివాలయం, శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, ప్రభాతాకీస్ రోడ్డులోని సీతరామచంద్రస్వామి ఆలయం, ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం, మరో 7శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరి పారు. నాగులచవితి సందర్భంగా కార్తీక సోమవారం కావడంతో ఆలయా లు భక్తులతో కిటకిట్లాడై. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అత్యంత పవిత్రమైన కార్తీక సోమవారం సందర్భంగా భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో . ఆశేష భక్తులు వేకువ జామున ఆలయాన్ని చేరుకొని గుంటు మల్లేశ్వస్వామికి అభిషేకాలు జరిపి హారతి తీసుకున్నారు. ఈ దేవాలయంలోని నాగ దేవతకు దీపారాధనలు చేశారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించార రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రామకోటేశ్వరావు, తోటకూరి వెంకటేశ్వర్లు, రామారావు. పూజారులు దావులూరి వీరభద్రం, దావులూరి క్రిష్ణశర్మ తాళ్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మారమ్మత్తులు వెంటనే చేయాలి

- ప్రజా సమస్యలపై ప్రభుత్వ నిరక్ష్య వైఖరి విడాలి

- టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి

పినపాక ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా అధ్వానంగా ఉన్న రహదారుల మరమ్మత్తులు చేయాలనే డిమాండ్ తో మండల పరిధిలోని ఏడుళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేస్తూ ప్లాకార్డులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపు మేరకు పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించడం



జరిగిందని ఆయన అన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసం అయి ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టి ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయిందని ఆయన అన్నారు. వృద్ధులు, వికలాంగులకు పెంచి ఇస్తానన్న పెన్షన్ నేటికీ మంజూరు కాలేదని ఆయన ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించారు. అమలు కాని హామీలు మేనిఫెస్టోలో పెట్టి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హామీలు నెరవేర్చడంలో ప్రజా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలు ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నప్పటికీ ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు నెరవేరడం లేదన్నారు. ప్రజా సమస్యల పోరాటంలో ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పార్టీ సీనియర్ నాయకులు కొల్లేటి భవాని శంకర్, దాట్ల వాసు బాబు, పొనుగోటి భద్రయ్య, రాయల సత్యనారాయణ, బెడద సురేందర్, బుల్లి బాబు, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, నాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, కొండేరు రాము, సురేష్, పొనుగోటి నరసింహ రావు, మాజీ టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బిజెపి పార్టీలో చేరిన పలు కుటుంబాలు

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 27:

దేశవ్యాప్తంగా బిజెపి అవలంబిస్తున్న సంక్షేమ, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకి ప్రభావితులై పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు బిజెపిలోకి చేరుతున్నారని మండల బిజెపి అధ్యక్షుడు ధూళిపూడి శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుంబాలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది అన్నారు. పార్టీలోకి వచ్చిన కార్యకర్తలను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అదేవిధంగా భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసి దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దటంలో, దేశ భద్రత కోసం మోదీ తీసుకున్న నిర్ణయాలు, గొప్పవని అన్నారు. అవినీతి లేని దేశంగా భారతదేశాన్ని చూడాలని మోదీ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బాధ్యతగా పోరాటం చేస్తున్నామని మండల అధ్యక్షుడు ధూళిపూడి అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, మండల కార్యదర్శులు పొనగంటి రామకృష్ణ, సతీష్ బూత్ అధ్యక్షులు ఎగమాటి గంగాధర్ రెడ్డి, బానోత్ వంశీమాలోత్ వెంకటేష్‌మాలోత్ రవీంద్రభుక్యా మనోహర్ భుక్యా చరణ్ బానోత్ సుభాష్ నాయక్ బానోత్ శ్రీవాణి మాలోతు నరేష్ మాలోత్ రాందాస్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టిఏజిఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

- కార్యక్రమంలో పాల్గొన్న టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 27:





వలస ఆదివాసి గిరిజన గ్రామాల్లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ నుండి మండల కేంద్రం పినపాక తహసిల్దార్ కార్యాలయం వరకు గిరిజనులతో భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజన సమస్యలను పరిష్కరించాలని నిర్వహిస్తున్న ర్యాలీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బ గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించగా, ర్యాలీలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు మడివి రమేష్ పాల్గొన్నారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. గిరిజనులు డప్పు వాయిద్యాలతో, గిరిజన నృత్యాలతో నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు పాదయాత్రగా వెళ్లి కార్యాలయం ముందు వందలాదిమంది గిరిజనులు బైఠాయించి నిరసన తెలియజేశారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరవడం వల్లే ఇంటి బాట పట్టిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గిరిజన గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు రోడ్లు, వంతెనలు, ఇళ్ల, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఐటీడీఏ వంటి సంస్థలు తమ ఆవేదన అర్థం చేసుకోవాలన్నారు. గిరిజన గూడాలల్లో మౌలిక వసతులు కల్పించి ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ గిరిజన గ్రామాల్లో రహదారులు లేక ఇంకా అనారోగ్యం పాలైన, గర్భవతులను, డోలి కట్టుకొని తీసుకుపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. పోడు భూముల్లో గిరిజనులను ఫారెస్ట్ అధికారులు తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని గిరిజనులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తాసిల్దార్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే వలస ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రాలు రాకపోవడంతో వలస ఆదివాసీలు విద్యకు, ఉద్యోగాలకు దూరమవుతున్నారని తెలిపారు వలస ఆదివాసి గ్రామాలకు విద్య వైద్య సౌకర్యంతో పాటు సరైన రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణకు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టిఏజిఎస్ జిల్లా నాయకులు నూపా లక్ష్మయ్య, బడిస నర్సయ్యా, చందు, బొగ్గం శంకర్, మోడియం రాజు, నూపా వాసు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప అధ్యక్షులు నిమ్మల వెంకన్న, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, గిరిజన సంఘ కొమరం కాంతారావు, కేవీపీఎస్ పూసా పెద్ద నరసింహ రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కురసం లక్ష్మయ్య, కల్తీ నాగేశ్వర రావు, గిరిజనులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన రోడ్లను బాగు చేయాలి

-పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు

-మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్27:



యుద్ధ ప్రాతిపదికన అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా అన్నారు. జిల్లాకు బీటీపీఎస్, సింగరేణి, ఐటీసీ నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులు వందల కోట్ల ఎక్కడికి పోతున్నాయో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనకు ఇదే నిదర్శనం అన్నారు. ప్రధానంగా పినపాక నియోజకవర్గంలో బూర్గంపాడు నుండి ఏటూరినాగారం వరకు రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉందని తక్షణమే మరమ్మతులు చేయాని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపట్టకపోతే ఒక్క లారీని కూడా తిరగనివ్వం అన్నారు. పినపాక నియోజకవర్గంలోని రోడ్లు బాగు పడే వరకు ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సమస్యలు, హక్కులపైన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని ఏ విషయంలోనూ తగ్గేదే లేదన్నారు. తొలుత బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శనగా వచ్చి రోడ్డుపై భైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, పోశం నర్సింహారావు, ముత్యం బాబు, యడ్ల శ్రీనివాస్, వట్టం రాంబాబు, అక్కి నర్సింహారావు, నూకారపు రమేష్, బోశెట్టి రవి ప్రసాద్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన సంకీర్త్

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 27:

మండల అభివృద్ధి అధికారిగా పోటు సంకీర్త్ సోమవారం ఎంపిడివో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో సంకీర్త్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. గ్రూప్ 1 పరీక్ష ఎంపికలో ఉద్యోగం పొంది శిక్షణ అనంతరం మొదటి పోస్టింగ్



లోనే పినపాక మండల అభివృద్ధి అధికారిగా మొదటి నియామక ఉత్తర్వులు పొందారు. గతంలో పనిచేసిన సునీల్ కుమార్ బూర్గంపహాడ్ మండలంకు బదిలీ అయ్యారు. ఎంపిడివో సంకీర్త్ మాట్లాడుతూ మండల ప్రజల, తోటి అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను ప్రారంభించిన జిఎం

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను అక్టోబర్ 27 నుండి నవంబర్ 02 వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ప్రారంభించారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా అధికారులు మరియు ఉద్యోగులందరూ ˇపౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ అవినీతి రహిత నవభారత దేశనిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అలాగే ˇమా అందరి ఉమ్మడి బాధ్యత" దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి" అనే నినాదంతో సింగరేణి ముందుకు వేలుతోందని సింగరేణిలో అవినీతిని అరికట్టె విధానంలో భాగంగా సింగరేణి సంస్థ నూతన ఒరవడులను అనుసరిస్తూ నగదు రహిత విధానం, సి.సి కెమెరాలు కార్యాలయాలలో బయోమెట్రిక్ విధానాలను ప్రవేశ పెట్టిందని, అలాగే అవినీతి అనేది సంస్థ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకి అని, ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తించడం ద్వారా మంచి పరిపాలన సాధ్యమవుతుందని అన్నారు. పారదర్శకత, సమర్ధత, ధర్మబద్ధత వంటి విలువలను వృత్తి జీవితంలో పాటించడమే విజిలెన్స్ లక్ష ్యమని తెలిపారు.అదే విదంగా ప్రతిఉద్యోగి తనకు కేటాయించిన 8 గంటల పనిని భాద్యత తో నిర్వర్తించక పోవడం కూడా (విజిలెన్స్) భాద్యతరాహిత్య



చర్యలో భాగమే అని తెలియజేశారు. ఉద్యోగులకు విద్యార్థులకు వ్యాసరచన పై పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. జెకె.ఓసి, కె.ఓసి గనులు మరియు అన్ని విభాగాలు, ఏరియా హాస్పిటల్ నందు, సూపర్ బజార్, సింగరేణి స్కూల్ నందు విభాగ అధిపతులచే విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంభిస్తూ అధికారులు, ఉద్యోగులందరూ ˇపౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం డి.రామస్వామి, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజియం (సివిల్) రవికుమార్, ఇతర ఉన్నత అధికారులు, ఉద్యోగులు మరియు స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 27 ప్రభాతవార్త :** తడిసిన మొక్క జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కెఎంఎస్) జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మసివాగు పంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంట తుఫాన్ వల్ల తడిసి ముద్దయిపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన




కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిన్నెర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

ఇల్లందు టౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఇల్లందు జడ్జిదేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలై బంగారు జీవితాన్ని నాశనం తీసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు సేవించి పట్టుబడితే జరిమానాతో పాటు జైల్ కు వెళ్ళవలసి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలను అడి ఆశలు చేయకుండా చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్




కోఆర్డినేటర్ ప్రసాద్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, న్యాయవాది వెంకటేశ్వర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఆదాయం పెంచాలి

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు అక్టోబర్, 27 ప్రభాతవార్త :

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ఆదాయం పెరిగేందుకు వ్యాపారస్తులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు ట్రేడర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లబ్ధి చేకూరే విధంగా వ్యాపారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని ట్రైడర్స్ కొనుగోలు చేయాలన్నారు. వ్యాపారస్తులు ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల సమస్యల కోసం ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రైతు కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డిలు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో లో రైతుల సంక్షేమం కోసం పెద్దపీట



వేసింది అన్నారు. ఈ సంవత్సరం రైతులంతా అధిక వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు మెట్ల కృష్ణ, లక్కినేని సురేందర్, భావ్ సింగ్, అశోక్, వసంతరావు, రాజు శివలాల్, సమ్మక్క, గబ్రు, వసంతరావు, జుగల్ కిషోర్, డీఎస్పీ చంద్ర భాను పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందేలా కృషి చేయాలి

## - టియూసిఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి

ఇల్లందు రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందేలా యాజమాన్యం కృషి చేయాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షా వలి అన్నారు. సోమవారం ఏరియాలోని సివిల్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ల అడ్డ వద్ద సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మిక సంఘాల ఐక్య పోరాటం వల్లే కార్మికులకు నేడు ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసింది అన్నారు. ఈనెల 28 ,29 తేదీలలో ఇల్లందులో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, కార్మికులు తమ కుటుంబ వివరాలు ఇవ్వాలన్నారు. కార్మికుడి వాటా యాజమాన్యమే భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రవీణ్, తరుణ్, జమున ,గంగ ,రాజేశ్వరి, సైదా, మంజు, బాబురావు, లింగమూర్తి ,చిలకమ్మా ,దుర్గ విజయ, కిరణ్, లింగం, నవీన్, ప్రణయ్, సుమన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# గుంతల మయంగా ప్రధాన రహదారులు పట్టించుకోని పాలకులు

## - ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారులలు గుంతల మయంగా మారి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారిందని నిరసిస్తూ బి ఆర్ ఎస్ అధ్యర్యం లో రహదారులపై నిరసన కార్యక్రమాలను నిర్వహించారు.సోమవారం భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు ఇల్లందుమాజీ ఎమ్మెల్యే , పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు సోమవారం ఇల్లందు మండల పార్టీ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు మండలంలోని గుంతల మయంగా ఉన్న ఇల్లందుఖమ్మం ప్రధాన రహదారి పై బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి రహదారులను మరమత్తు చేసి,గుంటలను వెంటనే పూడ్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక గారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కమిషన్ల పై తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులపై ఇక్కడ చూసిన మోకాలి లోతు గుంతలు ఏర్పడి చిన్నపాటి కాలువను తలపించేలా రహదారులు మారి ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగుతున్నా కూడా పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని అగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మీరు ప్రజలకు అందిస్తున్న ప్రజా పాలన అని, రహదారులు యమ పాషాలుగా మారి ప్రజల పాలిట నరకంగా మారుతున్న కూడా ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు. ఆనాడు మా జీ ముఖ్య మంత్రి కేసీఆర్ డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా రహదారులను నిర్మిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో డి ఎం ఎఫ్ టి నిధులు ఎటువైపు దారి మల్లుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది తప్ప ప్రజల కోసం కాదు అని ప్రజాసంక్షేమం కోసం కాదు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 6 గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వాటితో పాటు ప్రధాన రహదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనం అని తక్షణమే గోతులను పూడ్చి ప్రజారవాణాను సౌకర్యవంతంగా అందించాలని ఇకపోతే భవిష్యత్తులో ప్రజాక్షేత్రంలో ప్రజలను కలుపుకొని మరి ప్రజా సమస్యల పట్ల భారత రాష్ట్ర సమితి ఉద్యమిస్తుందని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవీలాల్ నాయక్ ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తోట.లలిత శారద, కడకంచి.పద్మ ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాసం.ప్రమోద్,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి.ధనలక్ష్మి ్మ, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు కడగళ్ల నారాయణమ్మ,గంధ్రతి చంద్రావతి, యువజన విభాగం గిన్నారపురాజేష్, , కాసాని.హరిప్రసాద్ యాదవ్,సత్తాల.హరికృష్ణ, భూక్యా.సురేష్,చాంద్ పాషా , బిపిన్ నాయక్, వార.రమేష్,కొంటూ రవి కాంత్ ఇల్లందు పట్టణ నాయకులు నూతంకి .వీరభద్రం, కందుల.రఘువీర్ రెడ్డి,కుంటా నవాబ్,,దుంపటి కృష్ణయ్య, కావేటి రమేష్, మీర్జా బేగ్, వార.రమేష్, బొడ్డుపల్లి సతీష్, మద్ది మల్లేష్ , యువజన విభాగం శ్రీరామ్, ఇంతియాజ్ వేమూరి కుమార,ఇల్లందు మండల నాయకులు, మూడు హనుమాన్,, ముస్తఫా, సదరం మహేష్,మంకిని కృష్ణ,బండ పోశం, గని శ్రీహరి, రోహిత్, రాసవంతి శ్రీను, ఆలా బకాష్, కరీం, పూర్ణ, శ్రావణ్, నాయకులు, కార్యకర్తలు

# పూర్తి నాణ్యతతో సెంట్రల్ క్లైటింగ్ పనులు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం దమ్మపేటలో జరుగుతున్న సెంట్రల్ క్లైటింగ్ పనులను ఆకస్మిక తనిఖీ



చేశారు. సెంట్రల్‌క్లైటింగ్ పనులను పరిశీలించిన జారె గుత్తేదారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. క్లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తే ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించిందని దీనిని దృష్టిలో పెట్టుకొని నాణ్యతతో చేయాలని ఆదేశించారు. పనుల్లో నిరక్ష ్యం చూపినా నాణ్యత తగ్గించినా సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు ఎంపికైన భవ్యశ్రీ సన్మానించిన జారె

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

చదరంగంలో జాతీయ స్థాయికి ఎంపికైన పట్టణానికి చెందిన భవ్యశ్రీ



లక్షి ్మని స్థానిక ఎమ్మెల్యే జారె అభినందించారు. సోమవారం వారి స్వగృహానికి వెళ్ళిభవ్యశ్రీని తల్లిదండ్రులతో కలిసి శాలువాతో సత్కరించారు. చిరు కానుకగా రూ.5వేల నగదును అందజేశారు. చదరంగంలో జాతీయ స్థాయిలో మీకు స్పార్సర్స్‌ను నేను ఏర్పాటు చేస్తానని అన్నారు. ముున్ముందు చదరంగంలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని జారె ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గొంతెమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వగ్గెల పూజ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకులు వగ్గెల పూజ పట్టణంలోని తొంతికుంట గ్రామంలో జరుగుతున్న గొంతెమ్మ ఉత్స వాలలో పాల్గొన్నారు. ఉత్స వాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న ఆమె పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, ఊట్లపల్లి మాజీ సర్పంచ్ సాధుజ్యోత్స్నబాయి, సూరి, గోవింద్, నక్క రాంబాబు, ధర్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గృహాలను పరిశీలించిన పేట మున్సిపల్ కమీషనర్

*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణంలోని నందమూరి నగర్ సమీపంలో గల డబుల్ బెడ్ రూమ్ గృహాలను మున్సిపల్ కమిషనర్ నాగరాజు సోమవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



ఒకటి రెండు రోజులలోనే డబ్బులు బెడ్ రూమ్‌లకు కావలసిన విద్యుత్, త్రాగునీరు సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మధ్య సిసి రోడ్ల నిర్మాణానికి ఎస్టిమేట్స్ పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాతో పాటు విద్యుత్ సరఫరా, స్ట్రీట్ క్లైట్ నిర్వహణ వంటి విషయాలపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పట్టణంలోని దొంతికుంట కాలనీలో గ్రామస్థులు జరుపుకుంటున్న గొంతెమ్మ పండుగ వేడుకల్లో మున్సిపల్ కమీషనర్ నాగరాజు సోమవారం పాల్గొన్నారు. కమిషనర్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

### ఉపాధి కూలీలకు పనిముట్లు పంపిణీ

### వేలేరుపాడుకు నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన జారె

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ క్రమంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు కొత్త పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ కూలీలు తక్కువ కష్టంతో ఎక్కువ పని



చేయగలిగేలా ఈ పనిముట్లు ఉపయోగపడతాయని తెలిపారు. కూలీల కష్టానికి విలువ ఇవ్వడం వారికి సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత అన్నారు. అనంతరం అశ్వారావుపేట బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వేలేరుపాడు మండల కేంద్రానికి కొత్త బస్సు సర్వీస్‌ను జెండా ఊపి బస్సును ప్రారంభించి ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ప్రజలకు రవాణా సౌకర్యం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అవసరం ఉన్న చోట ఇలాంటి సర్వీసులు మరిన్ని ప్రారంభిస్తామని తెలిపారు. గుమ్మడవల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట నియోజకవర్గానికి అదనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టీసీ యాజమాన్యంతో పాటు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా కార్తీక సోమవార పూజలు

### వాసవి దేవాలయంలో నక్షత్ర మాల పూజలు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెల్లవార్చురామున 4గంటల సమయం నుండే భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామివారికి అభిషేకాలను తేనె,



ఆవుపాలు, విభూది, పళ్ళరసాలు, కొబ్బరినీళ్ళు, పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవోపేతంగా నిర్వహించారు. దీంతో ఆలయాలు హరహర నామ స్మరణతో మారుమ్రోగాయి. పట్టణ పరిధిలోని కోనేటిబజార్‌ల వద్ద వేంచేసి ఉన్న శివాలయం, వాసవి కన్యాకాపరమేశ్వరి దేవస్థానం వద్ద గల



శివాలయంతో పాటు మండల పరిధిలోని వినాయకపురం దేవాలయం వద్ద గల శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అదే విధంగా ఆలయాల వద్ద తెల్లవారుజామునుండే భక్తులు దీపారాధనలు చేయడం జరిగింది. అంతేకాకుండా కార్తీకసోమవారం నేపథ్యంలో పలువురు భక్తులు పుట్టలో పాలుపోసి మొక్కుబడులు సమర్పించారు. ఇదిలా ఉండగా స్థానిక వాసవి దేవాలయంలో సాయంత్రం నక్షత్రమాల పూజలను అంగరంగ వైభవోపేతంగా జరిపారు. పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ..

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*

కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ సోదరుడు (అన్న) మాదాసు వెంకన్న అనారోగ్య కారణాలతో సోమవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న నాయకులు, మాదాసు ఉపేందర్ మిత్రులు, శ్రేయోభిలాషులు సోమవారం వెంకన్న నివాసానికి చేరుకుని ఉపేందర్ ను పరామర్శించారు. వెంకన్నకు ఇద్దరు కుమార్తెలే కావడంతో పెద్ద కుమార్తె (విద్యాంగురాలు) రమణ తండ్రికి తలకొరివి పెట్టి తన బాధ్యతను నిర్వర్తించింది. ఈ సందర్భంగా వెంకన్న అంతిమయాత్రలో గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దివ్యాంగురాలైన కుమార్తె రమణ తలకొరివి పెట్టిన సన్నివేశం అందరినీ కంటతడి పెట్టించింది.



# భక్తి శ్రద్ధలతో కార్తీక మాస సోమవారం పూజలు

ఏన్కూరు,అక్టోబర్ 27, ప్రభాతవార్త

:కార్తీక సోమవారం శివ పూజకు ఉన్న గొప్పదనం గురించి పురాణాలలో చెప్పిన విద ముగా..పరమేశ్వరుడికి ఏకాదశి రుద్ర రూపాలు ఉన్నాయి.11 రూపాలలో పరమేశ్వ రుడు ఈ మండలాన్ని ఒకానొక సమయంలో రక్షి ంచాడు.11 రూపాలు ధరించాడు. అలా 11 రూపాలలో బ్రహ్మాండాన్ని రక్షి ంచిన రోజు కార్తీక సోమవారం.కార్తీకమాసం లో చేసే స్నానం..దీపం..పూజ..దానం విశిష్ట ఫలితాలను ఇస్తాయని ప్రజలు నమ్ము తారు.కార్తీక మాసంలో సోమవారంనా చేసే దీపారాధన..ఆకాశదీప దర్శనం..దానం ధర్మం..రెట్టింపు ఫలితాలను ఇస్తుందని..శివ శివ అంటూ నామస్మరణ చేసిన కార్తీక దామోదర అంటూ కీర్తించిన శుభ ఫలితాలు లభిస్తాయని వేద పండితులు చెబుతు న్నారు.కార్తీక మాసంలో కృత్తికలో చంద్రుడు పూర్ణుడై ఉంటాడు కాబట్టి ఆయన అ నుగ్రహం పొందడానికి పరమేశ్వరుని ఆరాధించాలి.కార్తీక మాసం సందర్భంగా ఏను కూరు మండల వ్యాప్తంగా వివిధ దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో సోమవారం కార్తీక మాస పూజలు



నిర్వహించారు.మహిళలు తెల్లవారుజామునే నిద్ర లేచి..తలంటు స్నానాలను ఆచరించి..ఇండ్లను శుభ్రపరచుకొని పూజలు నిర్వహించారు.మండల పరిధిలోని రేపల్లెవాడనాచారం గ్రామాల మధ్య వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి..శ్రీ పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో..గార్లఒడ్డు గ్రామంలో శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి దేవాలయంలో..హిమామ్‌నగర్ గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో..బురదరాఘవపురం గ్రామంలో శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి శివా లయంలో తూతక్కలింగన్నపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం లో..తిమ్మారావుపేట గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో..ఏనుకూరు గ్రామంలోని శ్రీ షిరిడిసా యి నగర్ లో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో..అన్నపూర్ణ సమేత శ్రీకా శీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో..సీతారామచంద్రస్వామి రామాలయంలో..చెరు వు కట్ట బజార్ లో శ్రీ దక్షి ణముఖ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు పంచామృత అభిషేకాలు తోపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా దేవాలయాల వద్ద మట్టి ప్రమిదల్లో మ హిళలు దీపారాధనలు చేశారు.దీంతో దేవాలయాలని భక్తులతో కిటకిట లాడినా యి.శివకేశవులకు ప్రీతిపాత్ర మైన కార్తీక సోమవారం రోజున చేసే పూజ అత్యంత ఫలవంతం అని..శివాలయం సందర్శనం..అభిషేకం..ఉపవాసం లేదా ఏకభుక్తం..ఎ వరి శక్తి మేరకు వారు ఆచరించడం మంచిదని పండితులు చెబుతున్నారు.సోమ వారం తెల్లవారుజామున చేసే స్నానం..పూజ..జపం ఆచరించినవారు అశ్వమేధ యాగం చేసిన పుణ్య ఫలితం కలుగుతుందని వేద పండితులు మేడూరి కిరణ్ కు మార్,మేడూరి కిషోర్ కుమార్,మేడూరి రంగాచార్యులు

# కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే యత్నాన్ని విరమించుకోవాలి

కారేపల్లి అక్టోబర్ 27 ప్రభాతవా

సింగరేణి మండలంలో మాదారంలోని డోలమైట్ మైన్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను నష్టాల పేరిట తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ )జిల్లా కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు.స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే సైడ్, డస్ట్ క్లీనింగ్ లో, పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు .కంపెనీ నష్టాలు ఉన్నాయని సాకుతో ఉన్న కార్మికులను తగ్గించాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. గత 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కల్పించవలసిన పాలకులు అర్థాంతరంగా తొలగించడం ఏమిటని




ప్రశ్నించారు.ఒకవైపు ధరలు పెరిగిపోతుంటే కార్మికుల వేతనాలు తగ్గిపోతున్నాయన్నారు .వేతనాలు పెంచవలసిన పాలకులు కంపెనీ నష్టాలలో ఉందని వేతనాలు పెంచకుండా మాస్టర్లు తగ్గించి కార్మికులను తీవ్ర మనోవేదన గురి చేస్తున్నారని తెలిపారు, ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కాంట్రాక్ట్ టెండర్లను పిలవాలని వారికి పని కల్పించాలని వారి డిమాండ్ చేశారు. టెండర్లు లేక నాలుగు నెలలు గడుస్తున్న కొత్త టెండర్లను పిలవకుండా కాలం వెళ్లదీస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని వారి విమర్శించారు. మాదారం విశాఖపట్నం డోల్ మైట్ మైన్స్ లో కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వటం లేదని వారు ఆరోపించారు. కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం వలన వేతనాలపై యాజమాన్య తెలివితేటలతోటి పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరికీ వీఆర్ఎస్ ఇచ్చి కాంట్రాక్ట్ కార్మికుల చేత పెట్టి చాకిరి చేస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేసే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్ట్ కార్మికులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారి వనికి భద్రత కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి ధరావత్ సక్రు మండల నాయకులు నాయకులు వీరు ,ఖైరుద్దీన్, మీరా, శివ ,సుమన్ ,సంతు, లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు..

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

ఏన్కూరు,అక్టోబర్ 27, ప్రభాత వార్త :

అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీ పీయం పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశా రు.మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల తహసీల్దార్ సిహెచ్ శేషగిరి రావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీయం మండల నాయకులు ఆధ్వ ర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా దొంత బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఏనుకూరు మండలంలో అకాల వర్షాల వలన పత్తి పంట పొలాలలోనే నల్లబడి మొ క్కలు రావడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపోయిన పత్తి పంటలను పరిశీలించి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇ వ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి..అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రముగా నష్టపో యారని ఆయన



తెలిపారు.సాధారణంగా ఎకరానికి 15 క్వింటాలు దిగుబడి రావా ల్సి ఉండగా..ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాలు మించి వచ్చే పరిస్థితి లే దన్నారు.వర్షాలు వల్ల పత్తి చెట్లు వేపుగా పెరిగినా..కాయలు కుళ్లిపోవడముతో రైతు లు అయోమయ స్థితిలో ఉన్నారని ఆయన తెలిపారు.కౌలు రైతులే ఎక్కువగా వ్య వసాయం చేస్తున్నారని..వారు ముందుగానే కౌలు చెల్లించి..అప్పులుచేసి పెట్టుబడు లు పెట్టారన్నారు.అకాల వర్షాలతో కౌలు రైతులు అత్యధికంగా నష్టపోయారని ఆ యన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఎత్తి వేయడము కూడా రైతులకు నష్టాన్ని కలిగించిందని ఆయన అన్నారు.మొత్తం రైతులు అప్పుల పాలై తీవ్ర నష్టాల్లో ఉన్నారని..ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని నష్టపోయిన రై తులకు..కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని ఆ యన ప్రభుత్వాన్ని కోరారు.పత్తిలో తేమ శాతం పేరుతో వ్యాపారులు రైతులు వద్ద నుండి ఎక్కువ తారాలు తీస్తూ రైతులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారుఈకార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు నందూరి శ్రీనివా సరావు,నేలపట్ల వెంకటేశ్వరరావు,గుడ్ల వెంకటేశ్వరరావు,బం ధ్ల చిన్న జోగయ్య,రేప ల్లెవాడ మాజీ ఎంపీటీసీభూక్యా లక్ష్మనాయక్,సీఐటీయు మం డల కార్యదర్శి ఏర్పుల రాములు,కాలంగి నాగయ్య,నాగమణి, ఒరుగంటి,వడమర నరసింహారావు,బుచ్చమ్మ,తదితరులు పాల్గొన్నారు.




# గేటుకారేపల్లి సమస్యలపై ప్రజావాణిలో వినతి

కారేపల్లి అక్టోబర్ 27 ప్రభాత వార్త

సింగరేణి మండలం గేటుకారేపల్లిలో వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యపరిష్కారించాలని కోరుతూ డీవైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాత్రి సమయంలో వీధి లేట్లు లేక పోవటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని వినతిలో తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవటంతో వర్షపు నీరు ఇండ్లలో నిల్వ ఉండి వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. గేటుకారేపల్లిలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో పీ. శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్ లను కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్, నాయకులు గద్దం దిలీఫ్, కాకాటి వృద్ధి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల అభివృద్ధి శ్రీనన్న లక్ష్యం

కారేపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లాల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పనిచేస్తున్నాడని సింగరేణి మండల రైతుబంధు మాజీ కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు శ్రీను నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం మాట్లాడుతూ మంగళవారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న శ్రీనన్నకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల కాలంలో రైతుల ప్రయోజనమే ప్రధాన ఎజెండాగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం లోపాలను సరిదిద్దే క్రమంలో భూ భారతి రెవిన్యూ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పడడంతోపాటు అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తున్న కృషిని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం కాకుండా నిర్మాణ దశలోని ప్రభుత్వం ద్వారా లబ్దిదారుల ఖాతాలో పైకం జమ చేసేలా తీసుకుంటున్న చర్యల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# గర్భిణీ స్త్రీని ఖమ్మం పంపిన సిబ్బంది

కారేపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త

పేరుపల్లి పల్లె దవాఖాన యందు సోమవారం గర్భిణీ స్త్రీ కాన్పు కోసం 108 ద్వారా సిబ్బంది ఖమ్మం తరలించారు. పేరుపల్లి గ్రామానికి చెందిన ఏదెళ్లపల్లి భవాని సోమవారం వైద్య పరీక్షల కోసం పేరుపల్లి పల్లె దవాఖానికి వచ్చారు. ఎమ్మెల్ హెచ్ పి మాధవి రిపోర్టులను పరిశీలించి తక్షణమే ఖమ్మం ప్రధాన ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. వైద్య సిబ్బంది 108కు సమాచారం అందించి ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం కృష్ణవేణి నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

వైరా అక్టోబర్ 27 (ప్రభాతవార్త)

తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల గర్ల్స్ వైరా నందు ఇన్స్పైర్ ఇగ్నైట్ యూత్ ట్రాన్స్ఫర్మేషన్ మిషన్ వారు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం సోమవారం కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులకు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో రంజిత్, సుధాకర్ అండ్ టీం విద్యార్థినిలకు ఇన్స్పైరింగ్ మైండ్స్ ఇగ్నైటింగ్ సోల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ స్కిల్స్, స్పీకింగ్ స్కిల్స్ ఇంకా అనేక రకాల స్కిల్స్ ని వారికి శిక్షణ ఇచ్చారు. శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. రంజిత్ సుధాకర్ అండ్ కో టీం విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక స్కిల్స్ ని నేర్పించడం విద్యార్థులను వారి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దాలని తద్వారా వాళ్ళు ఈ దేశానికి మంచి సేవ చేసే కార్యక్రమం అని వాళ్ల పాలుపంచుకునేటట్లు చేయటం చాలా ముఖ్యమైన విషయం. విద్యార్థులకు మీరు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి స్తున్నానని తల్లిదండ్రులకు కన్న కలలు నెరవేర్చాలన్నారు.. ఈ కార్యక్రమంలో శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఏఎంసీ మార్కెట్ కమిటీ గుగులోతు లచ్చిరాం, కట్ల సంతోష్, మచ్చ బుజ్జి, పమ్మి అశోక్, తోటకూర గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్‌ని సందర్శించిన ఎమ్మెల్యే..

**- హాస్పటల్ వైద్యులు సిబ్బంది పద్ధతి మార్చుకొని రోగులకు వైద్య సేవలు అందించాలి...**




**సత్తుపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం సందర్శించి హాస్పటల్లో రోగులకు అందుతున్న వైద్యసేవలను స్వయంగా ఆమె పరిశీలించారు. అనంతరం హాస్పిటల్ లో సూపరెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అభివృద్ధి కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్పటల్లో రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో నిరక్ష్యంగా డాక్టర్లు, సిస్టర్స్, వ్యవహరించకుండా పద్ధతి మార్చుకొని రోగులతో మంచిగా ఉంటూ సేవలు అందించాలని ఎమ్మెల్యే హాస్పటల్ సిబ్బందికి సూచించారు. హాస్పటల్కు సిస్టర్స్ సకాలంలో రాకుండా కొంతమంది విధులకు గైరహాజరవుతున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని మరల ఎలాంటి ఫిర్యాదులు రాకుండా రోగులకు అందుబాటులో ఉంటూ వైద్యశాల అందించాలని ఆమె సూచించారు. హాస్పటల్లో నార్మల్ డెలివరీ సంఖ్య పెంచాలని, హాస్పటల్ సిబ్బంది రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూపరెంట్ డాక్టర్ వెంకటేశ్వరులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం డయాసిస్ సెంటర్లో డయాలసిస్ వాటర్ బయటికి వెళ్లకుండా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ నరసింహన్, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ లను పిలిపించి ఈ వేస్ట్ వాటర్ బయటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించడం జరిగింది. డాక్టర్ల సంఖ్య ఎంతమంది ఉన్నారని అడగ గా మొత్తం 14 మంది డాక్టర్లు ఉన్నారని సూపరెంట్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకి వివరించారు. నిర్మాణం పూర్తి అయి ఉన్న 100 పడకల హాస్పిటల్ నుత్వరలో ప్రారంభోత్సవం చేసుకుందామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మాట రాగమయి దయానందు హాస్పిటల్ సిబ్బందికి తెలిపారు. ఈ సమావేశంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు మొరిశెట్టి సాంబశివరావు, చిన్న భుట్టో, ఐ శీను, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, కమలపాషా, పింగళి శామ్యూల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణ లక్ష్మి పథకం..

**- రూ.66 లక్షలు విలువగల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**సత్తుపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

పేదింటి ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, పథకం ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 52 మంది మహిళకు, 14 మంది షాదీ ముబారక్ మహిళకు కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ 66,07,656 లు విలువగల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నీ దీవించాలని మహిళలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పు న్నం సత్యనారాయణ, ఆర్ ఐ హరి ప్రసాదు, కాంగ్రెస్ పార్టీ మండల ,పట్టణ, అధ్యక్షులు శివ వేణు ,గాదే చెన్నారావు, పార్టీ నాయకులు నరుకుల్ల అప్పారావు, కమల్ పాష, జక్కుల ప్రభాకర్, తదితరులతో పాటు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

# విఎస్ఎస్ సభ్యులకు ట్రాక్టర్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



**సత్తుపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలంలోని చంద్రాయపాలెం వన సమరక్షణ సమితి (వి ఎస్ ఎస్) సభ్యులకు అటవీశాఖ ఆధ్వర్యంలో రూ. 11 లక్షల విలువైన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం పంపిణీ చేశారు. అర్బన్ పార్కులో జరిగిన కార్యక్రమంలోచంద్రయ్యపాలెం వి ఎస్ ఎస్ సభ్యులైన, రజినీ, సురేష్ కుమార్, పంద్ల బాబులకు నూతన ట్రాక్టర్ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూవన సంరక్షణసమితులు అటవీ పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వనరులను సమాజం పర్యావరణ అభ్యున్నతికివినియోగించుకోవా లన్నారు. సమితి సభ్యుల అభివృద్ధికి ప్రభుత్వం, అటవీ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయనిప్రతి సభ్యుడు నిబద్ధతతో పనిచేయాలి అని ఎమ్మెల్యే కోరారు. వన సమరక్షణ సమితులు అటవీ సంరక్షణలో చేస్తున్న సేవలు ప్రశంసనీయం, మీ కృషితో గ్రామాలు పచ్చగా, సమృద్ధిగా మారాలని జిల్లా అటవీ అభివృద్ధి అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఆకాంక్షించారు.వన సమరక్షణ సమితి సభ్యుల భవిష్యత్ అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం అటవీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని,ట్రాక్టర్ అందుబాటులోకి రావడం వల్ల సమితి బలోపేతం కావడంతో పాటు, సభ్యుల జీవనోపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని సిద్ధార్థ విక్రం సింగ్ అన్నారు.కార్యక్రమంలో అటవీ విభాగ అధికారి వడపల్లి మంజుల, అటవీ రేంజ్ అధికారులు పి. స్నేహలత, జి. ఉమ, డీఆర్ఓ ఎం.ఆర్.పి. రావు, ఎఫ్ఎస్‌వోలు నాగరాజు, అరుణ్ కుమార్, కొండారెడ్డి, భాస్కర్, రమేష్, వేణుమాధవ్, అలాగే బీట్

# కాశ్మీర శివాలయంలో ప్రత్యేక పూజలు

**కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామ సమీపంలో కాశ్మీర మహా పుణ్యక్షేత్రం లో కార్తీక సోమవారం సందర్భంగా తెల్లవారుజామున రెండు గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్లూరు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిత పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మేనేజర్, ఎస్ వి డి ప్రసాద్, మరియు కల్లూరు మండలం వివిధ గ్రామాల భక్తులు ప్రజలు పాల్గొని శివ నామమును స్మరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం, కొర్లగూడెం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు దళారులపై ఆధారపడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏపీవో, సిసి,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం, కొర్లగూడెం గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని అమ్ముకొని లాభాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ ఏవో రూప ఏపిఎం అశోక రాణి ఐకెపి వివోఏలు కొనుగోలు కేంద్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# చేతిపంపును మరమ్మతులు చేయించిన మాజీ వార్డు సభ్యులు



**కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో గత రెండు నెలలుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో మాజీ వార్డు సభ్యులు ఇనపనూరు జమలయ్య ప్రజల అవసరాలను గుర్తించి తమ సొంత ఖర్చులతో మరమ్మతులను చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శులు వివరణ కోరగా పంచాయతీలో నిధులు లేవని చెప్పామని గ్రామస్తులకు తెలియపరచగా వారే స్వయంగా ప్రముఖులైన జమలయ్యకు తెలియపరచగా ఉదారంతో ప్రజల అవసరాలను గుర్తించి మరమ్మత్తులను చేపించి ప్రజలకు అవసరమైన మంచినీరు నిత్యవసరాలకు వాడుకునేందుకు అవసరాలను తీర్చామని జమలయ్య తెలిపారు .ఈ సందర్భంగా జమలయ్యను స్థానిక కాలనీవాసులు అభినందించారు.

# జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున ర్యాలీ

*నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*
జానపద వృత్తి కళాకారుల సమస్యలు పరిరక్షి ంచాలని, కళాకారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా నాట్యమండలి నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కళాకారులు, జానపద వృత్తి కళాకారులు సోమవారం నేలకొండపల్లి నందు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులకు తగిన గుర్తింపు నివ్వాలని, కళలను బతికించాలని వారు నినాదాలు చేశారు. స్థానిక సత్య సాయి మందిరం నుండి కళాకారులు డప్పు వాయిద్య, కోలాట, గంగిరెద్దుల కళారూపాలతో భారీ ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా ఆడుతూ పాడుతూ నినాదాలు చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం, మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు వారు వినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత స్థానిక సత్య సాయి మందిరంలో గ్రామీణ జానపద వృత్తి కళాకారుల మండల స్థాయి సదస్సు ప్రజా నాట్యమండలి మండల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్ మాట్లాడుతూ ప్రాచీన జానపద వృత్తి కళారూపాలను పరిరక్షి ంచడంలో, కళాకారులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యం వినోదంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగిస్తూ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచే జానపద వృత్తి కళాకారులు నేడు ఆదరణ కరువై జీవన వృత్తి కోల్పోయి కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారందరికీ తక్షణమే ప్రభుత్వాలు తగిన గుర్తింపు కార్డులను ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.6వేలు వృద్ధాప్య పెన్షన్ అందించి ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామాల లక్ష్మీ ్మనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కే.వి రామిరెడ్డి ప్రసంగించారు. అనంతరం జానపద వృత్తి కళాకారుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా తునికిపాటి లక్ష ్మణచారి, మంకెనపల్లి ధనకోటితో పాటు మరో పదిమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుతి కొండలరావు, నందిగామ కృష్ణ, డివిజన్ ఇంచార్జ్ సంద్ర ప్రసాద్, డివిజన్ నాయకులు దేగల వెంకటేశ్వరరావు, డి పాపాచారి, ఎస్ వీరబాబు, జి ఉపేందర్, నవీన్, నేలకొండపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు, మండల ఇన్చార్జులు కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, జానపద వృత్తి కళాకారుల సంఘం నాయకులు తీగ రాములు, గురజాల ఉపేందర్, చట్టు కృష్ణ, ఏపూరి స్వామి, తెగుళ్ల రేణుక, పి శిరీష, కామెళ్ళ సుగుణ, మాదాసు వెంకన్న, మాదాసు శ్రీను, మాదాసు రాములు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**మాలమహానాడు జిల్లా నాయకులు బైరం సుందర్ రావు పిలుపు**

*నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*
అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మాల మహానాడు జిల్లా నాయకులు బైరం సుందర్ రావు పిలుపు నిచ్చారు. సోమవారం రామచంద్రాపురం గ్రామంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపనకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బైరం సుందర్ రావు మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలను ప్రతీ ఒక్కరూ అందుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ పిల్లలను విద్యలో అగ్రగామిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలను అందుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని ఆయన చెప్పారు. చదువు వలననే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందుకు ఉదాహారణ అంబేద్కర్ ను చూపాలని ఆయన చెప్పారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు బైరం దినేష్ కుమార్ , మాల మహానాడు సంఘం ప్రతినిధులు కొదమగుండ్ల దావీద్, పెరుమాళ్ల సోమయ్య, యం.ప్రకాషం, కొదమగుండ్ల ప్రకాష్, కె.స్వామిదాసు, కళ్యాణ్, కె.బాబు, దారా దీనయ్య, జక్కయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు రైతులకు అవగాహన కార్యక్రమం..

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*
రైతులకు ప్రభుత్వం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా నేడు (మంగళవారం) ఉదయం 10 గంటలనుంచి 11గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని కూసుమంచి, గట్టుసింగారం, నాయకన్ గూడెం రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఐ కేంద్రాలలో పత్తి విక్రయం ఏవిధంగా చేయాలి, కిసాన్ కపాస్ యాప్ ఏవిధంగా వినియోగించాలి, మొక్కజొన్న కోనుగోలు వంటి అంశాలపై మార్కెటింగ్, మార్క్ ఫెడ్ అధికారులతో అవగాహన ఉంటుందని తెలిపారు. కావున రైతులు అధికసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.




## కూసుమంచి ఎంపీడీవోగా తాటిపాముల జశ్వంత్ కుమార్

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండల ఎంపీడీవోగా తాటిపాముల జశ్వంత్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడె పట్టణానికి చెందిన తాటిపాముల జశ్వంత్ కుమార్ ఎంపిక కావడంతో అక్టోబర్ 12వ తేదీనుంచి నూతనంగా ఎంపికైన అభ్యర్థులకు ప్రాథమిక శిక్షణ అనంతరం నేడు సోమవారం జశ్వంత్ కుమార్ కూసుమంచి మండల పరిషత్ అధికారిగా విధులకు హాజరైనారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1నుంచి ఎంపీడీవోగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు నిర్వర్తించిన రాంచందర్ రావు, కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవో జశ్వంత్ కుమార్ కు స్వాగతం పలికారు.






## ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు...

**జేసిబి సాయంతో మట్టి తవ్వకాలు...**

**ఒక్కో ట్రక్కు 600 నుండి 700 కి విక్రయాల...**

*తిరుమలాయపాలెం అక్టోబర్ 27 ( ప్రభాత వార్త)*
అధికారుల కండ్లు కప్పి అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తవ్వుతూ ఒక్కో ట్రక్కు మట్టిని 600 నుండి 700 రూపాయల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామ అధ్యక్షుడు తన సొంత జేసీబీ సాయంతో సోమవారం హస్నాబాద్ గ్రామ రెవెన్యూ



పరిధిలోని గ్రామ పంచాయితీ నర్సరీ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో సర్వే నెంబర్ 110 లో అనుమతి లేకుండానే అక్రమంగా మట్టిని తవ్వుతూ విక్రయిస్తున్నారు. ఈ మట్టిని హస్నాబాధ్, బచ్చోడు, బచ్చోడు తండా గ్రామాలకు తరలిస్తున్నట్టు సమాచారం. కాగా ఇప్పటికే సుమారుగా యాభై ట్రక్కుల మట్టిని తరలించి వేల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు గ్రామ ప్రజల నుండి సమాచారం. అధికార నాయకుడిని,నాకు ఎదురులేదు అంటూ ఇష్టారీతిన మట్టి తవ్వుతూ ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నాట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..గతంలో స్థానిక చెరువులో వందల సంఖ్యలో ట్రక్కుల మట్టిని తవ్వుతూ అడ్డంగా దొరికిపోయి,అధికారులు వచ్చేలోపు



పరారయ్యాడు గ్రామస్తులు తెలుపుతున్నారు.పండుగ,సెలవు రోజుల్లో ప్రభుత్వ భూముల్లో మట్టిని తవ్వడం పరిపాటిగా మారింది సదరు ప్రజలు ఆరోపిస్తున్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు స్థానిక పంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్ మట్టి తవ్వకాలు జరిపే ప్రాంతానికి పంపగా జేసిబితో సహా జారుకున్నాడు.కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జేసిబిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించేందుకు ఆయన ప్రయత్నం చేయగా జేసిబితో సహా పరారయ్యాడు. కావున వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి మట్టి తవ్వకాలు జరిపిన జెసిబిని సీజ్ చేసి అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు కోరుతున్నారు.

# భద్రాద్రిలో కార్తీక శోభ

**మొదటి సోమవారం సందర్భంగా గోదావరి స్నానానికి పోటెత్తిన భక్తులు**

**భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు**

**కన్నులవిందుగా గోదావరి నదీ హారతి**

**తన్మయత్వంతో పులకరించిన భక్తజనం**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో కార్తీక శోభ సంతరించుకుంది. మహేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయాన్నే పవిత్ర గోదావరి పుణ్య స్నానాన్ని ఆచరించారు. కార్తీక దీపాలను వెలిగించారు. సమీప శైవక్షేత్రాల వద్ద భక్తజనం బారులు తీరారు. పూజలు అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఉపవాస దీక్షలను ఆచరించారు. ప్రధానంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు. స్వామి వారు భక్తులకు భస్మాసురుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకస్వాములు విభూతితో భస్మాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్ కుమార్ స్వామి వారిని దర్శించి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం భక్తులతో కలిసి కార్తీక దీపాలను వెలిగించారు. "మహిళా భక్తులు శివలింగం ఆకారంలో దీప ప్రమిదలను అమర్చిన తీరు మరింత ఆకట్టుకుంది." అదేవిదంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. సన్యాసిశర్మ కార్తీక పురాణ ప్రవచనం చేసి లలితా సహస్ర నామాలను పఠింపజేశారు. పట్టణ పట్టణ వాసులు శ్రద్ధగా ఆలకించారు. కన్నుల విందుగా గోదావరి నదీ హారతి కార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని అర్చకస్వాములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సాయంత్రం దేవస్థాన యంత్రాంగం వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్ఛరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు.

## నగర పరిశుభ్రతే ప్రాధాన్యం - జోనల్ కార్యాలయాలపై కమిషనర్ సమీక్ష

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 27:**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో శుభ్రత కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చాలనే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు నిత్యం శుభ్రత చర్యలను బలోపేతం చేస్తున్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో శానిటరీ సిబ్బంది భారీ ఎత్తున శుభ్రత పనులు చేపట్టారు. రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం, చెత్త కుప్పలను నిర్మూలించడం, డ్రెయినేజీ కాలువల్లో ఉన్న మట్టి, వ్యర్థాలను శుభ్రం చేయడం జరుగుతోంది. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా నగరంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. శానిటరీ సిబ్బందికి క్రమం తప్పకుండా సూచనలు జారీ చేస్తూ, ప్రతి డివిజన్‌లో శుభ్రతపై పర్యవేక్షణను పెంచుతున్నారు. రహదారుల పక్కన, కాలువల్లో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్రత్యేకంగా ఆదేశించారు. శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, జవాన్లు ప్రత్యక్షంగా ఫీల్డ్‌లో పనిచేస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత. అధికారులు మాత్రమే కాదు, ప్రజలు కూడా భాగస్వాములుగా మారాలి. రహదారులపై చెత్త వేయకుండా, నిర్దిష్టంగా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వ్యర్థాలను వేయాలి. పరిశుభ్రతతో కూడిన వాతావరణం ఆరోగ్యానికి మూలం. పరిశుభ్రమైన ఖమ్మం మా లక్ష్యం అన్నారు. తదనంతరం కమిషనర్ ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్‌లోని జమలాపురం కేశవరావు పార్క్‌లో ఏర్పాటు చేసిన కొత్త జోనల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న అధికారులను, సిబ్బందిని కలుసుకుని, ప్రజలకు అందించే సేవలపై సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ జోనల్ కార్యాలయం ద్వారా ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించడం మన బాధ్యత. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా స్పందించి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనకే గౌరవం అన్నారు. అలాగే ఆయా జోన్ల పరిధిలో శానిటేషన్, రోడ్ల మరమ్మత్తులు, విద్యుత్ లైటింగ్ వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ కార్యాలయ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ఫైళ్ల అప్‌డేట్, మరియు ప్రజలతో సమయపూర్వకంగా కమ్యూనికేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జోనల్ కార్యాలయం ప్రజలకు సౌకర్యవంతంగా, సజావుగా సేవలు అందించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని మోడల్ సిటిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా నగర పాలక సంస్థ నిరంతరం అభివృద్ధి, శుభ్రత, ప్రజా సేవల దిశగా ముందుకు సాగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.

## పొంగులేటి నీ మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత జితేందర్ రెడ్డి

**బూర్గంపహాడ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**



రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డిని బూర్గంపహాడ్ మండల యువనేత వీరంరెడ్డి జితేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకే అందించారు. నేడు పొంగులేటి పుట్టినరోజు అవడంతో ముందుగా వెళ్లి ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**ఖమ్మం, అక్టోబర్ 27, ప్రభాత వార్త :**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని, తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నానని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా కార్తీకమాసోత్సవం

**స్వామివారికి అభిషేకములు**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు కార్తీకమాసం సందర్భంగా నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి పంచామృతములతో అభిషేకములు, లక్ష బిల్వార్చన అనంతరం హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సత్యసాయి వేద పాఠశాలలో శ్రీ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

వైరా అక్టోబరు 27(ప్రభాతవార్త)

వైరా లోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి సోమవారం రోజున పాఠశాల ప్రాంగణంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం భక్తుల మధ్య అత్యంత ఘనంగా వేద పాఠశాల పండితులు శ్రీ దుర్భాకుల కుమార్ శర్మ అవధాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవధాని శర్మ వివరిస్తూ 11 సార్లు 11 మంది 120 సార్లు రుద్ర పారాయణం జరిగిందని వివరించారు. సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రుద్రాభిషేకాలు 10 సార్లు నిర్వహించారని 11వదిగా వైరాలోని గోశాలలో ఉన్న వేద పాఠశాల నందు 1331 మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూర్తయ్యాయని తెలిపారు. రుద్రాభిషేకం విశిష్టతను ఆయ భక్తులకు వివరించారు. శివుడుని ప్రసన్నం చేసుకునేందుకు చేసే రుద్రాభిషేకం చేయడం చాలా మంచిదని అన్నారు. శివుడు బోలా శంకరుడు అని అభిషేక ప్రియుడిని ఐశ్వర్య ప్రధాతని కోరిన వెంటనే కోర్కెలు తీర్చేవాడు అలాంటి శివానుగ్రహం పొందడానికి పొందడానికి ఇహ లోకంలో ఉన్న కోరికలు పొందడానికి రుద్రాభిషేకం ఉత్తమమైనదని కుమార్ శర్మ తెలిపారు. అనారోగ్యంతో బాధపడేవారు గృహ బాధలు గృహ పీడలు ఉండేటటువంటివారు



రుద్రాభిషేకం చేసుకోవడం మంచిదని ఈ రుద్రాభిషేకాన్ని ఏరోజైనా ఆలయాల్లో గాని శివాలయాల్లో గాని గోశాలలో గాని స్వగృహం నందు కూడా ఆచరించుకోవచ్చని తెలిపారు. అయితే జ్యోతిష్య శాస్త్ర ప్రకారం కొన్ని ప్రత్యేక రోజుల్లో రుద్రాభిషేకం వంటివి చేసుకోవడం విశేషమైన ఫలదాయకం అని చెప్పారు. ఈ రుద్రాభిషేకం సంవత్సరంలో మహాశివరాత్రి రోజు మాసములలో మాస శివరాత్రి రోజు శ్రావణ కార్తీక మాసం వంటి విశేషమైన మాసములలో చేసుకోవచ్చు అలాగే వారాలలో సోమవారం రోజు తిథులను తిథులలో ఏకాదశి త్రయోదశి చతుర్దశి పౌర్ణమి రోజుల్లో రుద్రాభిషేకాలు చేసుకోవడం చాలా విశేషమని కుమార్ శర్మ అవధాని తెలియజేశారు. ఈ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రెండు విధాలుగా చేసుకోనవచ్చునని శివాలయముకు వెళ్లి తమ గోత్రనామాలతో ఇతరుల చేత చేయించుకొనుట అభిషేక అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరించుట ఒక పద్ధతిని అయితే ఇందులో స్వయంగా అభిషేకం చేసుకున్న తృప్తి లభ్యం కాదని అన్నారు. భగవంతుని అర్పించే విధానాలను రుద్రాభిషేకం ఒకటని అందుచేత ఇంట్లో చేసుకోవటంలో ఎలాంటి దోషం ఉండదని ఏ పూజ వ్రతాలు చేసిన భగవంతునిపై భక్తి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని కుమార శర్మ వివరించారు. సత్యసాయి బాబా వారికి హారతులు ఇచ్చిన అనంతరం మంత్రపుష్పం అనంతరం భక్తులకు మాత రాధిక కామేశ్వరి భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. అనంతరం భక్తులకు వేద పాఠశాల ఆవరణలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు, సత్యసాయి సంస్థల వైరా కన్వీనర్ చల్లగుండ్ల సత్య కుమార్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, డైరెక్టర్ రేచర్ల సత్య నారాయణ, సత్యసాయి భక్తులు చింతోజు నాగేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, ఉపాధ్యక్షులు ఏపూరి రాజారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, నాళ్ల నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ, సత్యసాయి సేవా సంస్థల జిల్లా కమిటీ సభ్యులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

కామేపల్లి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. క్రీస్తు ప్రార్థన మందిరం వద్ద పాస్టర్ వట్టం సాల్మన్, పాస్టర్ వరస నెహెమ్యా ల ఆధ్వర్యంలో నిర్వహించిఉచిత వైద్య శిబిరాను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.హిల్ మినిస్ట్రీస్ హైదరాబాద్ వారు వట్టం సాలొమోను,వరస నెహమ్యా ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ హాఫ్ హోప్ ఇమ్మానుయేల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించటం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన ఆశ్రయం హ్యాండ్ హా ఫ్ హోప్ నిర్వాహకులను అభినందించా రు.వారి స్ఫూర్తితో గ్రామీణప్రాంత ప్రజలకు వైద్య సేవలందించేందుకు స్వచ్ఛంద సా



మాజిక సేవా సంస్థలు ముందుకు రావా లని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల లో నిరాదరణకు గురై నిస్సహాతో రకరకా ల జబ్బులతో సతమతమవుతున్న పేదల కు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యాన్ని అం దించిన ఎన్ సి సి స్టేట్ జనరల్ సెక్రటరీ బిషప్ బక్క ఎలియా అభినందనీయుడ న్నారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.మందులను కూడా పంపి ణీ చేశారు.ఆశ్రయం అండ్ ఆఫ్ హోప్ కోఆర్డినేటర్ జంగా జయరాజు,హైదరాబా ద్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యుల బృం దం డాక్టర్ అభిషేక్,డాక్టర్ రాగా చందన, డా.భరత్,దంత వైద్యులు డా.మోనోజ్ఞ, ఆప్తామాలజిస్ట్ శ.ఫార్మసిస్ట్ స్వామి,ఎక్సరే సామ్యూల్,ల్యాబ్టెక్నీషియన్ హ్యాండ్ ఆఫ్ హోప్ సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేసి అవసరమైన రోగులకు ఎక్సరే,బిపి,షుగర్, నిర్ధారణ,ఈసీజీ పరీక్షలు,కళ్లజోళ్లతో పా టు మందులను ఉచితంగా అందజేశా రు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ తో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి పరిసర ప్రాంతాలలోని పేదల కు మెరుగైన వైద్య సేవలు అందించిన రెవ.బక్క ఏలీయా కు గ్రామ ప్రజలు కృత జ్ఞతలు తెలిపారు.పాస్టర్ డేనియల్,పా స్టర్ విజయ్ కుమార్,పాస్టర్,డిఎస్ పౌలు, కాంతి భూషణం,నగేష్ పౌలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంత రావు,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,షేక్ ఫత్తే మహమ్మద్,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోత్ గబ్రు నాయక్,మాలోత్ బావ్ సింగ్, సుంకి రెడ్డి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి..

కొణిజర్ల అక్టోబర్ 27 (ప్రభాత వార్త):

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి,పెసర వంటకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, సోమవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి స్థానిక కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ హజరై మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని,పత్తిని



సిసిఐ మార్కెట్ ద్వారా కొనుగోలు జరపాలని కింటాకు పదివేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని, భూభారతిలో దరఖాస్తు చేసిన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ నారపోగు అరుణ కి వినతి పత్రం అందించినారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య,చింత నిప్పు చలపతిరావు,దొడ్డపనేని కృష్ణార్జునరావ్, కట్టా రాంబాబు, చింతనిప్పు నరసింహారావు, చల్లా నారాయణ,ధారగాని రాములు,మాధవరెడ్డి బోయినపల్లి శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, హరి చందు, చింతనిప్పు వెంకయ్య, షేక్ మహబూబ్ అలీ, పాల్గొన్నారు.

# వైరా చెరువు కుడికాలువ పొలాలకు దారి ఏర్పాటు చేయాలి



వైరా అక్టోబర్ 27 (ప్రభాతవార్త)

వైరా బ్రాహ్మణపల్లి రైతులు మాట్లాడుతూ ఒకటో నెంబర్ కాల్వ పరిధిలో 150 ఎకరాలు ఆయకట్టు ఉన్నది బ్రాహ్మణపల్లి రైతులు తమ సొంత ఖర్చులతో దారి ఏర్పాటు చేసుకొనుచున్నారు. ఇప్పటివరకు గత 50 సంవత్సరాలుగా దారి ఏర్పాటు చేయలేదు కాల్వకట్టనే దారిగా వాడుకోవటం వలన ఇబ్బందిగా వద్దు గడ్డి తోలుకొనుచున్నారు. దీనిని రెండు కిలోమీటర్ల రోడ్డు వేయుటకు తమ సృష్టికి తీసుకొస్తున్నామని ఈ దారిన ప్రతిరోజు 70 మంది రైతులు మరియు 100 మంది కూలీలు రాకపోకలు సాగించాల్సి ఉన్నది కావున బ్రాహ్మణపల్లి రైతులు మా విజ్ఞప్తిని పరిశీలించి రోడ్డును మంజూరు చేయగలరని వినతి పత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరామండల కాంగ్రెస్ నాయకులు పణితి సైదులు, వైరా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు, పోటు మధు, ఏలూరి ప్రభాకర్ రావు, తన్నీరు నాగేశ్వరావు, సూర్యదేవర శ్రీధర్, గొల్లపూడి వెంకటేశ్వరరావు, పనితి వెంకయ్య, పనితి బాబు, శంకర్, శ్రీకాంత్, బాబురావు, మూడు ముంతల సైదులు, దరఖాస్తును అందజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

వైరా అక్టోబర్ 27 (ప్రభాతవార్త)



ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని, తగిన స్థాయిలో నిధులు కేటాయించి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం సిపిఐ(ఎం) బృందం సందర్శించి తరగతి గదులు, కళాశాల ఆవరణమంతా పర్యటించి సమస్యలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతితో పాటు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ శిథిల స్థాయిలో ఉన్న కళాశాల పాత భవనం తొలగించి పూర్తిస్థాయి తరగతి గదులతో నూతన భవనం నిర్మించాలని ఇప్పటికే మూడున్నర కోట్ల రూపాయలతో అంచనాలను ఇంజనీరింగ్ అధికారులు వేశారని, రాష్ట్ర ప్రభుత్వం అట్టి నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు అదనపు గదుల కోసం ఆనాటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి 25 లక్షలు మంజూరు చేసి బిల్డింగ్ పనులు ప్రారంభించినా ప్రభుత్వం, ఆర్థిక శాఖ నిధులను విడుదల చేయకపోవడంతో భవనం అసంపూర్తిగా మిగిలి ఉందని, వెంటనే అట్టి నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ సౌకర్యం లేక విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి రోజు కళాశాలకు రావటం ఇబ్బందిగా ఉందని వెంటనే సొంత భవనం నిర్మించాలని విద్యార్థినిలకు కళాశాల ఆవరణంలోనే హాస్టల్ భవనం నిర్మించాలని కోరారు. లైబ్రరీ సౌకర్యం లేక రోజు వారి విజ్ఞానం విద్యార్థులకు అందుబాటులో లేదని, వెంటనే లైబ్రరీ ఏర్పాటు చేయాలని పిడి పోస్ట్ లేక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు బృందం దృష్టికి తీసుకొచ్చారని ప్రభుత్వం వెంటనే పిడి పోస్ట్ భర్తీ చేసి, గేమ్స్ మెటీరియల్ ఇవ్వాలని కళాశాలలో బాలురులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తగిన స్థాయిలో మరుగుదొడ్లు మంజూరు చేయాలని విద్యార్థులకు మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్ అందడం లేదని వెంటనే విడుదల చేయాలన్నారు. కళాశాల అభివృద్ధి పైన డిప్యూటీ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, శాసనసభ్యులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిపి ఎం కోరుతుందని భూక్యా వీరభద్రం అన్నారు. జూనియర్ కళాశాల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన బృందంలో భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహనరావు, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి

*నేలకోండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాడనికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు సిపిఐ మండల కౌన్సిల్ , ముఖ్య కార్యకర్తల సమవేశంను రాయల



మాధవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భానుప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ వందేండ్ల చరిత్రను, నిర్వహించిన ఉద్యమాలను చేపట్టిన ప్రజా పోరాటాలను వాడవాడలో, గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. యువతరంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడమే శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిలభారత స్థాయి సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను మన ఖమ్మం లో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పాలపాటి అశోక్, కౌన్సిల్ సభ్యులు పోలంపల్లి నారాయణ, చావా గణపతి, తమ్మిశెట్టి మమత, ఎస్.కె సత్తార్, వల్లాల కృష్ణ, బాలిన కృష్ణంరాజు, అలేటి మహేష్, మేకల పుల్లయ్య, కాశాబోయిన అయోధ్య తదితరులు పాల్గోన్నారు.

## కవి వీరబాబుకు మాతృ భాషాశ్రీ సేవా పురష్కారం

*నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిన వీరబాబుకు తెలుగు మాతృ భాషా శ్రీ సేవా పురష్కారంను అందించారు. తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, తెలుగు బాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిలకబత్తిన వీరబాబుకు అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, నిర్వహకులు ఉషారాణి, యం.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాలుగా మారిన అక్రమ ఇసుక రవాణా

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని కొండపాక మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు రోజుకు వందల ట్రిప్పులు తరలిస్తూ అమ్మి సొమ్ము చేసుకొంటున్న ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న వాటిని పట్టుకోవడంలో పోలీసులు గస్తీ తిరుగుతున్న దొరకపోవడం పోలీసులకు సవాలుగా నిలిచిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రతి విద్యార్థి చదవాలి..

### కార్యక్రమం ప్రారంభించిన ఎంఈవో

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*

ప్రతి విద్యార్థి చదవాలి (ఎవ్రీ చైల్డ్ రీడ్స్) కార్యక్రమాన్ని కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో బీవీ రామాచారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ..ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని ప్రభుత్వ




పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి తమలోని సామర్థ్యము బయటికి చదవగలిగితేనే వారికి ఉపయోగం అన్నారు. కొద్దిమంది విద్యార్థులు ముభావస్వభావంతో ఉండడం వల్ల వారి భావాలు వ్యక్తపరచడంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. విద్యార్థిదశలోనే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇంగ్లీష్ మాధ్యమంలో బయటికి చదవగల గాలన్నారు. అప్పుడే వారిలోని లోపాలు, నైపుణ్యత ఉపాధ్యాయులకు తెలుస్తుందన్నారు. అప్పుడు వారిలో లోపం సరిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ భాస్కర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, హైస్కూల్ ఉపాధ్యాయులు బీ బాబూరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో ప్రసంగి డాన్స్ స్టూడియో ఘన విజయం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

సన్‌షైన్ కల్చరల్ అకాడమీ 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రతిభను



ప్రదర్శించి పలు విభాగాలలో విజయాలను సాధించారు. ప్రసంగి, స్నికితలు కలిసి ప్రదర్శించిన సీనియర్ డ్యూయెట్ నృత్యం ప్రథమ బహుమతిని సాధించారు. అదే విధంగా స్నికిత పాల్గొన్న జూనియర్ సోలో డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతితో పాటు నగదు బహుమతి ని కూడా అందుకుంది. అకాడమీ డైరెక్టర్ గజ్జెల ధర్మేందర్ విజేతలను అభినందిస్తూ, యువ కళాకారులు సాంస్కృతిక రంగంలో ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. జమ్మికుంట న్యూ మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్‌లు వరుణ్ రెడ్డి లియాప్రసంగి, నాట్య ప్రసంగి బృందాలకు ఈ విజయంపై హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## బొల్లెపెల్లిలో అంగడి ప్రారంభం

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇక నుండి కూరగాయల అంగడి కొనసాగనుంది. ఈ గ్రామంలో ప్రతి సోమవారం అక్కడి బస్టాండ్ సెంటర్‌లో కూరగాయల అంగడి నిర్వహించేందుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్ణయించినట్లు గ్రామానికి చెందిన కృష్ణనాయక్ తెలిపారు. ప్రతి సోమవారం పలు ప్రాంతాల నుండి వచ్చే వ్యాపారులు వివిధ రకాల కూరగాయలను విక్రయిస్తారని, అంగడిని అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ ప్రజలు సహకరించాలని కృష్ణానాయక్ కోరారు.

## నానో యూరియా పై రైతులకు అవగాహన

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామంలో సోమవారం నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత, కృషి విజ్ఞాన కేంద్రం



ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర రావు లు మాట్లాడుతూ రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి తమ యొక్క అనుభవాన్ని జోడించి పంట సాగు చేస్తే మంచి ఫలితాలు పొందగలరని అన్నారు. పచ్చి రొట్ట ఎరువులు, నానో యూరియా వాడటం వలన రసాయన ఎరువులు అధిక మోతాదు వాడకుండా ప్రతి రైతు మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఖరీఫ్ పంటలో రైతులు యూరియా కొరత ఏర్పడినప్పుడు నానో యూరియా ను రైతులు విరివిగా వాడారని, దాని యొక్క ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని, రైతులందరూ కూడా నానో యూరియా తమ యొక్క పంట కాలంలో వాడి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్. భూమి రెడ్డి, ఇఫ్కో సంస్థ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్, ఇఫ్కో సేల్స్ మేనేజర్ బాలాజి, ఏఈఓ అనూష, రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి ఆసుపత్రి నిర్మించొద్దు

*కొత్తగూడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

నిబంధనలను అతిక్రమించి 30 పడకల ఆసుపత్రిని నిర్మించొద్దని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఈక విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కొత్తగూడలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడ కు మంజూరు చేసిన 30పడకల ఆసుపత్రిని హెచ్ డబ్ల్యు ఓ నిబంధన ల ప్రకారం జనావాసాల్లో, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణం చేయకుండా ప్రత్యేక ప్రాంతం లో నిర్మాణం చేయాలని అన్నారు. నిబంధనలు పట్టించుకోకుండా మండల అధికారులు ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడే విధంగా చర్యలు చేపట్టారని, ఆసుపత్రికీ వచ్చే రోగుల బారినుండి ఆయా ప్రాంతాలలో సంచరించే జనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అధికారులే ఆ ఆలోచన చేయకుండా ఆసుపత్రిని హెచ్ డబ్ల్యు ఓ నిబంధనలకు విరుద్ధంగా అంగడి గ్రౌండ్ లో నిర్మాణం చేయడం కోసం శంకుస్థాపన చేశారని అన్నారు. మంత్రి సీతక్క కు తప్పుడు సమాచారం ఇచ్చి మండల అధికారులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరించారని, ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేస్తే ఇక్కడ నివాసం ఉంటున్న విద్యార్థి నీ, విద్యార్థులు,అధికారులు ఆసుపత్రి కి వచ్చే రోగులతో తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటారని, ఆసుపత్రిని వేరే చోటకు మార్పు చేసి నిర్మాణం చేపట్టాలని అన్నారు. రమేష్, కుంజ సతీష్, వజ్జ జయందర్, ప్రదీప్ , సంతోష్ లు పాల్గొన్నారు.

## ఉన్నతపాఠశాలను సందర్శించిన ఎమ్మీఓ

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

గూడూరు బాలుర ఉన్నత పాఠశాలను ఎమ్మీఓ రవికుమార్ సోమవారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పాతబావిబొంద నుండి వస్తున్న నీటి వరద కారణంగా ప్రాంగణం బురదమయంగా మారి మూడు మాసాలుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సోమవారం 'వార్త' దినపత్రికలో 'ఈ దుస్థితిని పట్టించుకునే వారే లేరా!?' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎమ్మీఓ అదేరోజు పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొని ఉన్న పరిస్థితి పరిశీలించారు. బురదమయంగా మారిన ప్రాంగణం వల్ల తాము, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఎమ్మీఓకు వివరించారు. అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రాంగణంలో ఉన్న పాతబావి బొందను పూడిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి లేదని, అవసరమైన చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈలోగా తాత్కాలిక చర్యల నిమిత్తం పంచాయతి ప్రత్యేకాధికారిని సంప్రదించాలని పాఠశాల హెచ్ఎంకు సూచించినట్లు ఎమ్మీఓ తెలిపారు.